Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

కాంగ్రెస్ వస్తే..
ఇన్నాళ్లు చేసింది వృథా

- కైలాసం ఆటలో పాము మింగినట్లే
- ధరణి తీసేస్తే భూముల పంచాయితీలు
- పహాణి నకళ్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాలె
- మూడు గంటల కరెంట్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు పేల్తాయి
- నీళ్ల కోసం మహిళలు బోరింగు కొట్టి గోస పడేవారు
- ఇప్పుడు మారుమూల గ్రామాలు, తండాల్లోకీ నల్లానీరు
- పటాన్‌చెరులో గాలి, నీరు కలుషితం చేసింది కాంగ్రెస్సే
- మన రాష్ట్రం.. మన పైసలు కాబట్టే సంక్షేమం, అభివృద్ధి
- పదేళ్లలో కర్ఫ్యూలు లేవు.. ఎంతో సంతోషంగా ఉన్నాం
- ఏడాదిలోగా వికారాబాద్‌కు పాలమూరు నీళ్ల
- మెదుకు ఆనంద్‌ను మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గంలో
- అన్ని కటుంబాలకు ఒకే విదతలో దళితబంధు ఇస్తాం
- మహేశ్వరం, వికారాబాద్, పటాన్‌చెరు, జహీరాబాద్ సభల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

యదార్థవాది, హైదరాబాద్, జహీరాబాద్, 23 నవంబరు : "తెలంగాణ మన రాష్ట్రం.. మన పైసలు మనకున్నయి కాబట్టి అభివృద్ధి చేసుకుంటున్నం. సంపద పెంచి సంక్షేమ పథకాలకు ఇస్తున్నం. 24 గంటల కరెంటు తెచ్చుకున్నం. సాగు నీటితో వ్యవసాయ దిగుబడులు పెరిగాయి. రైతుల భూములు అన్యాక్రాంతం కావొద్దని ధరణి తెచ్చాం. ఇప్పుడా ధరణిని భూమాతగా మార్చేసి కబ్జాదారు, కౌలుదారు కాలమ్ మళ్లీ పెద్దమని కాంగ్రెస్ చెబుతోంది. ఒకరి భూమి ఇంకొకరికి రాసి చిచ్చు పెడ్తరట. మళ్లీ కోర్టు చుట్టూ తిరగాల్నా? పైరవీకారులు రావాల్నా? రైతుబంధు కోసం అధికారుల చుట్టూ తిరగాల్నా? వారికి కమీషన్లు ఇయ్యాల్నా? తస్మాదారి కాంగ్రెస్ వస్తే క్రైలాసం అటలో పెద్దపాము మింగినట్టే. మళ్లీ మెదదికొస్తం. ఇన్ని రోజులు చేసిందంతా వృథా అయితది" అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ యాభై ఏళ్ల పాలనలో చుంచిల్కు, కరెంట్ లేదని.. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, రైతుల ఆకలి చావులు, ఉపాధి కోసం వలస వెళ్లడాలు ఉండేవని చెప్పారు. సాగుకు మూడు గంటల కరెంటు ఇస్తే చాలని రేవంత్ అంటున్నారని.. మూడు గంటల కరెంట్ కావాల్నా? బీఆర్ఎస్ ఇచ్చే 24 గంటల కరెంట్ కావాల్నా? అని ప్రశ్నించారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ ఇస్తే అందరూ ఒకేసారి స్టార్టర్లు నొక్కితే ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్లు పటాకుల్లా పేలుతాయని చెప్పారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, వికారాబాద్.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, జహీరాబాద్ నియోజకవర్గాల్లో అక్కడి బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా

మిగతా 3లో

కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి లేదు

- కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కి ఏటీఎంగా మారింది
- బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

యదార్థవాది, నిజామాబాద్, 23 నవంబరు : తెలంగాణలో కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి లేదని బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. గురువారం నాడు నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో జేపీ నడ్డా మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలిస్తే తెలంగాణ ముఖచిత్రం మారిపోతుందని హామీ ఇచ్చారు. కేసీఆర్ తన కుటుంబాన్ని పైకి తేవడం తప్ప తెలంగాణ సమాజానికి చేసింది ఏమిలేదని మండిపడ్డారు. కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి ఉండదని, తెలంగాణ ప్రగతి మెనుకబడి పోయిందని అన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో కుటుంబ పాలన సాగుతోందన్నారు. ఇది కేసీఆర్ కుటుంబంతోనే

కాదు దేశంలోని కుటుంబ వారసత్వ పాలకులపై పోరాటం చేస్తామని జేపీ నడ్డా హెచ్చరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కి ఏటీఎంగా మారింది

కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డితో

మిగతా 5లో

కేసీఆర్ కుటుంబానికే బంగారు తెలంగాణ

- ప్రజలకు బొందల తెలంగాణగా మారింది
- ఇచ్చిన మాట తప్పిన రఘునందన్ రావు ఓటు అడిగే హక్కు లేదు
- భూమి లేని పేదలకు కూడా రూ.12000 రైతు బంధు ఇస్తాం
- కేసీఆర్ సర్కారును బొండ పెడితే వచ్చేనెల రూ.4 వేలు ఇస్తాం
- కేసీఆర్‌కు కూడా చర్లపల్లి జైలులో దబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తా
- కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని హెచ్చరించిన రేవంత్ రెడ్డి

యదార్థవాది, నిజామాబాద్, 23 నవంబరు : దుబ్బాకకు రావలసిన నిధులు మామ అల్లుళ్లు సిద్దిపేటకు తరలించుకు పోయిండ్రని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుపై ఆరోపించారు. గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ మాట్లాడారు. మూడేండ్లలో రఘునందన్ రావు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట తప్పిన బీజేపీ ఎమ్మెల్యేకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ రాజకీయ కుమ్ములాటల్లో రఘునందన్ మునిగిపోయారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికే బంగారు

తెలంగాణ అని, ప్రజలకు బొందల తెలంగాణగా మారిందని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను బక్కోన్ని అని అంటున్నాడు కేసీఆర్. బక్కోనికి బుక్కెడు బువ్వ, రెండు పెగ్గుల మందు కావాలి. కానీ 10 నేల ఎకరాలు మింగినవ్. ఆ పక్క హరీశ్ రావు , మరోపక్క కేటీఆర్ ఉండి దుబ్బాకను ఎందుకు బంగారు తునక చేయలేదు" అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, అడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం, వ్యవసాయానికే కాదు గృహావసరాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని కేసీఆర్ చెబుతున్నారని... కేసీఆర్ మతిపోయి మాట్లాడుతుండో..

మిగతా 5లో

శాంతి భద్రతలలో తెలంగాణ నెంబర్ వన్

హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ

యదార్థవాది, మానకొండూరు, 23 నవంబరు : సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుస లో ఉందని హోం శాఖ మంత్రి మ హ్మద్ అలీ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో ఆయన మాడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 10 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ల్యాండ్ అండ్ ఆర్డర్ లో దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ

మిగతా 7లో

బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

- ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది
- పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణం
- బీజేపి అభ్యర్థి మేకల సారంగా పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించండి
- వారాసిగూడ రోడ్ షో సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

యదార్థవాది, సికింద్రాబాద్, 23 నవంబరు : బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణిని

మిగతా 4లో

నా మొఖం అసెంబ్లీ లో కనిపించవద్దని కేసీఆర్ ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిండు

- బీజేపీ అభ్యర్థి తాటెల రాజేందర్

యదార్థవాది, సిద్దిపేట, 23 నవంబరు : జిల్లా లోని గజ్వేల్ మండ లం జాలిగామ గ్రా మంలో ఎన్నికల ప్ర చారంలో గజ్వేల్ బీజేపీ అభ్యర్థి తాటెల రాజేందర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నా మొఖం అసెంబ్లీ లో కనిపించవద్దని కేసీఆర్ నాపై ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిండు. కేసీఆర్ హుజూరాబాద్‌కు వస్తే నీ మొఖం వెల్లదా నా మొఖం చెల్లదో రా అని అంటే

మిగతా 6లో

అది ఓటింగ్ డే.. హాలిడే కాదు!

- ఎన్నికల విధుల్లో 3 లక్షల మంది ఉద్యోగులు, పోలీసులు
- 10 వేల ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు
- 2.81 కోట్ల మందికి పోలింగ్ స్లిప్పుల పంపిణీ
- ఇప్పటికే ఇబ్బడ్డ ఓటు వేసిన 14 వేల మంది ఓటర్లు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : తెలంగాణ ఎన్నికల పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించిం దని.. అలాగని ప్రతి ఒక్కరు ఆ రోజును హాలిడే

మిగతా 2లో

కబ్జాలకు మద్దతిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

- ఫుట్ పాతులు,అక్రమ నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న నియోజక వర్గ టౌన్ ప్లానింగ్ సిబ్బంది.
- లక్షల్లో సొమ్ము పోగేసుకుంటున్న వైన్ మెన్లు,అందగా సెక్షన్ ఆఫీసర్
- నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ఒక్కొక్కరు వైన్ మెన్ లు అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా విధులు.
- కింది స్థాయి వైన్ మెన్ ల నుండి ఎసిపి, డీసీ జోనల్ కమీషనర్ స్థాయి వరకు సెక్షన్ ఆఫీసర్ కనుసన్నల్లోనే అమ్యామ్యా పంపకాలు.
- గత 2ఏళ్లలో ప్రభుత్వ భజానాకు సుమారు 100 కోట్ల నష్టం



యదార్థవాది, ముషీరాబాద్ 23 నవంబర్: నియోజక వర్గంలో పుట్టగొడుగుల్లా అక్రమ

మిగతా 2లో

వైసీపీ ప్రభుత్వంలో అవినీతిపై హైకోర్టు విచారణ

తదుపరి విచారణ డిసెంబర్ 14కు వాయిదా

యదార్థవాది, అమరావతి, 23 నవంబరు : వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాలని కోరుతూ నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా

మిగతా 5లో

చెందిన వేపూరి శరత్ బాబు(25) ని వినుకొండలో అదుపులో తీసుకున్నామని జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. వేపూరి శరత్ బాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలలో చెడు వ్యసనాలకు బానిసై,డబ్బు సంపాదించాలని ఆలోచనతో ఏటీఎంల దొంగతనం,ఆన్లైన్ మనీ ట్రాన్సేషన్ దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగతనాలకు పాల్పడుతున్న శరత్ ని అదుపులోకి తీసుకొని చోరీ అయిన 11,19,000 నగదు నుండి అందులో 8,66,600 రికవరీ చేశాము. శరత్ బాబు మీద మొత్తం19 కేసులు నమోదుయ్యాయి. ప్రజలు ఎవరు సైబర్ నేరగాళ్ళు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ బారినపడి డబ్బును పోగొట్టుకుంటే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయండని అన్నారు.

కబ్జాలకు మద్దతిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి భాగం)

నిర్మాణాలు, నాలల పై ఉన్న భూములు,ఫుట్ పాతుల ను అక్రమించి గుడిసెలు వేసుకొని ,తినుబండారాల వ్యాపారాలు పెట్టి అతి కొద్ది సమయంలో ఆయా స్థలంలో కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న వారి వద్ద రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ,కళ్ళు లేని కబోదుల్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తుందనీ నియోజక వర్గంలో బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి.ఇప్పుడు ఓట్ల పండగ జరుగుతున్న నేపథ్యంలో నియోజక వర్గంలో ఒట్లడుగడానికి వస్తున్న నాయకులను ఇదే విషయమై నిలదీస్తున్నా అధికార,ప్రతిపక్ష నాయకులు మాత్రం నోరు మెదపడం లేదు.దీన్ని బట్టి ఓటర్లకు తెలిసింది ఒకటే ఇప్పటి వరకు అధికారంలో ఉన్న నాయకులు, వారి సహచరులకు, దొచిపెడుతు సంబంధిత అధికారులకు కూడా దోచుకోవడానికి అవకాశం కల్పిస్తూ తమ అధికారం కోసం ప్రభుత్వానికి అంచనాకు మించి నష్ట పరిచారని మేధావుల్లో చర్చ జరుగుతోందని విశ్వసనీయ సమాచారం. మొత్తం హైద్రాబాద్ లోనే ముషీరాబాద్ నియోజక వర్గంలో టౌన్ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ లో అతి పెద్ద భారీ కుంబకొనం జరిగిందని గత పదేళ్ల BRS పాలనలో ప్రభుత్వం కేవలం దోపిడీ దారులకే సహకరించిందని గతంలో టౌన్ ప్లానింగ్ లో ఎసిపి, సెక్షన్ ఆఫీసర్ ల తో పాటు చైన్ మెన్ ల పై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఆదాయానికి మించిన ఆస్తులను ED కి అటాచ్ మెంట్ చేసేలా చర్యలు తీసుకోవాలని నియోజక వర్గంలో నీ ప్రభుత్వ ఆస్తులను అక్రమార్కుల నుండి కాపాడాలని తక్షణమే సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి చట్టరీత్య కఠిచర్యలు తీసుకోవాలని కోరుతూ. గత కొద్ది నెలల క్రితం నాల ఆక్రమణ విషయంలో జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చిన తు తు మంత్రంగా చర్యలు చేపట్టి,చేతులు దులు పుకొని కలెక్టర్ ఆదేశాలను బెకాతరు చేసిన GHMC, రెవెన్యూ ,మరియు ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ కలక్టర్ కు అంతా సజావుగా చర్యలు తీసుకున్నట్టు తప్పుడు సమాచారం అందించిన ఘనత ముషీరాబాద్ నియోజక వర్గ టౌన్ ప్లానింగ్ అధికారులకే దక్కిందని రాసున్న రోజుల్లో మూకుమ్మడిగా కబ్జాలకు,అక్రమ నిర్మాణాలకు సహకరించిన వారి పై కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లనుందని సమాచారం.

గ్రెన ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని, జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అవినీతి పరులను సాగనంపేందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం పాల్వంచ మండల పరిధిలోని కరకగూడెం, గుట్టాయిగూడెం, ఒడ్డుగూడెంతో పాటు తదితర గ్రామాల్లో కాంగ్రెస్, సిపిఎం, టిజేఎస్, టిడిపి, ప్రజాపంథ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ప్రార్థేకంగా వచ్చిన ఆయన కేసీఆర్, బీజేపీ పాలనపై విమర్శించారు. తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు బూటకపు పథకాలు పేర దగా చేసారన్నారు. కేసీఆర్ కల్వకుంట్ల కుటుంబ పాలన సంపాదన పదవులకోసమే కాలమంతా సాగిందని దుయ్యాబట్టారు. అభివృద్ధి పేర అందినకాడిగి కాజేసి ఫాం హౌస్లో కేసీఆర్ కులుకు తున్నాడాన్నారు. డబ్బుతోనే రాజకీయం అన్నట్లు కొత్త నీచ సంప్రదాయానికి కేసీఆర్ తెరలేపాడన్నారు. ఈ ఎన్నికొల్లో దాచుకున్న డబ్బులతో ఓట్లు కొనేందుకు ముందుకొస్తున్నారని ఆరోపించారు. ఓట్లకు నోట్ల ఆశ చూపి ఎన్నికల్లో గెలిచేందుకు జిత్తులు మారి ప్రయత్నాలుచేస్తున్నారని అన్నారు. గత పాలనలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నేరవేర్చక పోగా కొత్తకొత్త హామీలతో

మరో సారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ప్రజారాజ్యం ఏర్పడుతుందని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రవేశపెట్టి అమలు చేయబోతోందని స్పష్టం చేశారు. పేదల కోసం ఆలోచించే పాలకులను ఎన్నుకుంటే బాగుటుందని చెప్పారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఎన్నికల గుర్తు కంకి కొడవలికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టే మాయగాళ్లు డబ్బు సంచులతో తిరుగుతున్నారని, వారి మాటలు నమ్మొద్దన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వారికి ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవ చేశారు. ఎన్నికలు అయిపోయిన తర్వాతా పత్తా లేకుండా పోతారని తమ వ్యాపారాలకే ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. స్వార్థ రాజకీయాలు చేసే స్వార్థ పరుల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసి సంక్షేమ కోసం పాటుపడే తమలాంటి వారిని ఎన్నుకోవాలని కోరారు. తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకర్గంలో ఎన్నడూ లేని ప్రజా సంక్షేమ పాలన సాగిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రతీ పథకాన్ని అర్హులైన వారి చేరుస్తామని హామీ ఇచ్చారు.

జమా అతే ఇస్లామిక్ హింద్ సంఘాల మద్దతు ఎమ్మెల్యే అభ్యర్థిగా భరిలో ఉన్న కాంగ్రెస్ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు ఇచ్చారు. ముస్లిం సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం మార్పుకు నిదర్శనం అన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిడిపి, టిజేఎస్, ప్రజాచంథా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది, అళ్లపల్లి - 23, నవంబర్ : రాబోవు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అళ్లపల్లి మండలంలోని 11 పోలింగ్ స్టేషన్ల లో పోలింగ్ కు కావలసిన కనీసం మౌలిక వసతులపై స్థానిక ఎంపీడీవో , నోడల్ అధికారి రామారావు, ఎంపీ ఓ, సెక్టోరియల్ ఆఫీసర్ బత్తిన శ్రీనివాసరావులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, వికలాంగులు ఓటు వేసేందుకు ర్యాంపు సౌకర్యంతోపాటు ఓటర్లకు మంచినీటి సౌకర్యం అందుబాటులో వుండాలన్నారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు ప్రవీణ్ నాగరాజు, అన్వేష్, రమేష్,జీవన్, విజయ్ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..

- సంద్ర వెంకట వీరయ్య

యదార్థవాది, సత్తుపల్లి, 22 నవంబర్: ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అందరి అండదండలతోనే మూడుసార్లు ఎమ్మెల్యే గా విజయం సాధించానని ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ అభ్యర్థి సంద్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం వెంసూర్ మండలం రామన్నపాలెం, రాయుడుపాలెం, వేంసూరు, భీమవరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను చేసిన అభివృద్ధి నీ కళ్ళ ముందే ఉందన్నారు. మళ్లీ గెలిపిస్తే ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని మీ అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మీరు ఎప్పుడు పిలిచినా సొంత మనిషిలా పలుకుతానని కూడా అన్నారు. వాడవాడలో సీసీ రోడ్లు వేసినట్లు చెప్పారు. కేఎం బంజర నుండి రోడ్డు కావాలంటే మంజూరు చేయటం జరిగిందన్నారు. కేసీఆర్ అధికారంలోకి రాక ముందు ఆసరా ఫించన్ రెండోందలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. కేసీఆర్ వచ్చాక రెండు వేలు పెంచడం జరిగిందన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి పైసా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ

కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలు ఇస్తుంటే లేనిపోని విమర్శలు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు మహిళలకు పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ మహిళలు ఎదురేగి స్వాగతం పలికారు.

కొనాంకి లో ముగ్గురి హత్య

యదార్థవాది, పల్నాడు, 22 నవంబర్: పిడుగురాళ్ల మండలం లోని, కొనాంకి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఒకే ఇంటిలో ముగ్గురు హత్యకు గురికావడంతో గ్రామస్థులు నివ్వెరపోయారు. స్థానికంగా వుంటున్న అనంత సాంబశివరావు, ఆదిలక్ష్మీ దంపతల కుమారుడు నరేష్ ముగ్గురుని నరేష్ భార్య మాధురి బంధువులు కత్తితో నరికి హతమార్చారు. నరేష్ దంపతుల మధ్యల గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మాయి తరపున ఆమె తండ్రి, అన్న వచ్చి, నరేష్ , అతని తల్లిదండ్రులతో గొడవ పడ్డారు. ఘర్షణ ముదిరి కత్తితో దాడి చేసారు. , దాంతో నరేష్, అతడి తల్లి దండ్రి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన తరువాత మాధురితండ్రి దోమా సుబ్బారావు, అన్న శ్రీనివాస్ రావు, మాధురి ముగ్గురు పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. పిడుగురాళ్ల పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అది ఓటింగ్ డే.. హాలిడే కాదు!

(మొదటి పేజీ తరువాయి భాగం)

(సెలవు రోజు)గా కాకుండా ఓటింగ్ డే (ఓటు వేసే దినం)గా గుర్తిం చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతు న్నదని, ఈసారి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటు వేయడం ప్రతి ఒక్కరి విధి, బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో ఓటర్లు ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందని తెలిపారు. బీఆర్‌కేఆర్ భవన్‌లో గురువారం ఆయన ఇతర అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఓటర్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలీసులు సహా దాదాపు మూడు లక్షల మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 4,70,270 పోస్టల్ బ్యాలట్‌లను ప్రింట్ చేశామని, ఈవీఎంల కోసం 8,84,584 బ్యాలట్ పేపర్లను ముద్రించామని చెప్పారు. టెండర్ ఓటు, చాలెంజ్ ఓటు కోసం అదనంగా బ్యాలెట్ పేపర్లను ముద్రించామని తెలిపారు. 51 లక్షల ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇంద్లకు పంపించామని చెప్పారు.

ఓట్ల లెక్కింపునకు పరిశీలకులు

ఓట్ల లెక్కింపునకు ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని వికాస్‌రాజ్ తెలిపారు. పరిశీలకుడి అనుమతితో ప్రతి రౌండ్ ఫలితాన్ని రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తారని వివరించారు. ఈ ఎన్నికల్లో తొలిసారి హెూం ఓటింగ్ విధానాన్ని అమలు చేశామని, ఇప్పటివరకు 14 వేల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వికాస్‌రాజ్ తెలిపారు. ఇందులో 80 ఏండ్లు దాటినవారు 9,386 మంది, దివ్యాంగులు 5,022 మంది, అత్యవసర సర్వీసుల ఉద్యోగులు 253 మంది ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో 2.81 కోట్ల (86%) మంది ఓటర్లకు పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేశామని చెప్పారు. ఈవీఎంలు తీసుకువెళ్లే ప్రతి వాహనానికి జీపీఎస్‌ను అమర్చనున్నామని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు.

ప్రైవేటు వాహనాల్లో ఈవీఎంలను తరలించడం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచించిన వాహనాలు కాకుండా ఇతర వాహనాల్లో ఈవీఎంలను తరలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

10 వేల ఎఫ్ఐఆర్‌లు

రాష్ట్రంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై 10,106 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వికాస్‌రాజ్ తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అనుచరులపై 777 కేసులు నమోదయ్యాయని వివరించారు. ఇప్పటివరకు రూ.669 కోట్లను సీజ్ చేశామని చెప్పారు. ఇందులో రూ.260 కోట్ల నగదు, రూ.108 కోట్ల విలువైన మద్యం ఉందని తెలిపారు. బంగారం, ఇతర వస్తువులు రూ.183 కోట్లు, ఉచితాలు రూ. 81కోట్ల విలువైన బహుమతులు ఉన్నాయని తెలిపారు. రైతు బంధుపై ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అనుమతి కోరిందని, దానిపై ప్రభుత్వాన్ని వివరణ అడిగామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవో సత్యవాణి పాల్గొన్నారు.

కళ్యాణమస్తు నిధులు విడుదల

యదార్థవాది, విజయవాడ, 23 నవంబరు : వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాది తోఫా నిధులను సీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ ఏడాది జులై - సెప్టెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు రూ.81.64 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకున్న ఎస్సీలకు రూ.1.20 లక్షలు, బీసీలకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకున్న బీసీలకు రూ.75 వేలు అందజేశారు. అలాగే, మైనార్టీ, దూదేకుల, నూర్ భాషా కులస్థులకు రూ.లక్ష, భవన, ఇతర నిర్మాణ కార్మికుల కుటుంబాలకు రూ.40 వేల చొప్పున నగదు విడుదల చేశారు. పేద వర్గాలను ఆదుకునేందుకు, వారికి చేయూతనిచ్చేందుకు ఈ సాయం అందిస్తున్నట్లు సీఎం జగన్ వివరించారు. సాయం పొందిన జంటల్లో 8,042 మంది అమ్మఒడి లేదా జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కింద కూడా ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ఈ పథకం కింద ఇప్పటివరకూ 3 త్రైమాసికాల్లో 3 విడతల్లో ఆర్థిక సాయం అందించినట్లు సీఎం జగన్ తెలిపారు. 2022, అక్టోబర్ నుంచి ఇప్పటివరకూ నాలుగు విడతతో కలిపి 46,062 జంటలకు రూ.349 కోట్లు వధువుల తల్లుల ఖాతాల్లోకి జమ చేసినట్లు చెప్పారు.

గ్యారంటీలకు ఓట్లు రాలవు

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : ఎన్ని గ్యారెంటీలు ఇచ్చిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మరని మాజీ ఎంపీ బీజేపీ నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అర్కేపురం డివిజన్ టీఎన్ఆర్ వద్ద కార్నర్ మీటింగ్ ఆయన మాట్లాడుతూ.. అందెల శ్రీరాములుకు మద్దతుగా అర్కేపురంలో ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాగుబోతు ముఖ్యమంత్రి కేసీఆర్ ను తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారిన సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం ప్రజలు విశ్వసించరన్నారు. బీఆర్ఎస్ పాలనను తరిమికొట్టాలని బీజేపీ పాలను తెలంగాణలో తీసుకురావాలని కోరారు. ధర్మం కోసం దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం రాష్ట్రం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తుందని బీజేపీ మహేశ్వరం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీతోనే అర్కేపురం డివిజన్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రోజురోజుకీ ఆయనకు ప్రజల నుంచి, యువత నుంచి అనూహ్యంగా మద్దతు లభిస్తోంది. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గం కావడంతో.. అందరి చూపు ఆ నియోజకవర్గంపై ఉంది.. ఇక, ఆమెకు ఎదురుగాలి వీస్తున్నట్టు పలు సర్వేలు చెబుతున్నాయి.. ఈ రోజు బీజేపీ కార్యాలయంలో.. అందెల శ్రీరాములు యాదవ్ ని కలిసి మద్దతు ప్రకటించింది నిరుద్యోగ జేఏసీ.. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులు అంతా బీజేపీకి సపోర్ట్ చేసి.. అందెల శ్రీరాములు యాదవ్ కి గెలిపించుకుంటామని నిరుద్యోగ జేఏసీ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆటో యూనియన్లు మద్దతు

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీ నేతలు ప్రచారంలో దూకుడు పెంచుతున్నారు. అందులో భాగంగానే.. మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రోజురోజుకీ ఆయనకు ప్రజలు, యువత నుంచి అనూహ్యం మద్దతు లభిస్తోంది. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గం కావడంతో.. అందరి చూపు ఆ నియోజకవర్గంపై ఉంది.మహేశ్వరం నియోజకవర్గం నుంచి సబ్బండ వర్గాల మద్దతు అందెల శ్రీరాములుకు లభిస్తుంది. ఈ క్రమంలో.. అందెల శ్రీరాములుకు ఆటో యూనియన్లు మద్దతు పలికాయి. చలాన్లతో మా పొట్ట కొడుతున్నారని ఆటో డ్రైవర్లు అందెలకు వివరించారు. ఈ నేపథ్యంలో.. బీజేపీ అధికారంలోకి రాగానే ఆటోవాలాలకు ఉచితంగా ఖఓ ప్రమాదబీమా అందిస్తానని చెప్పారు. ఈ ఆదరణ ఎన్ని జన్మల పుణ్యమో అంటూ.. మీ రుణం తీర్చుకుంటా అని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా.. మీర్పేట్ కార్పొరేషన్ నుంచి బీజేపీ నాయకులు చవ్వ శ్రవణ్, బీజేవైఎం అధ్యక్షులు ముఖేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా ఆటోలలో తరలివచ్చారు. అనంతరం.. అనేక సమస్యలను శ్రీరాముల దృష్టికి తెచ్చారు. ప్రమాదబీమా, ఆటో స్టాండ్లు, ట్రాఫిక్ చలాన్ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని? వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటోవాలాలు శ్రీకాంత్, శ్రీనివాస్ సహా స్థానిక బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

పెల్చేస్తామని ఎవరో ఆకతాయి షోషల్ మీడియాలో పోస్టు చేయడంతో చర్చానీయాంశం అయింది. ఈ విషయం పై గురువారం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ వెంటనే స్పందించారు. ఎన్నికల వేళ ఇలాంటి దుష్ప్రచారాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దనీ డిఎస్పీ చెప్పారు. మంచి వాతావరణాన్ని కొందరు కావాలనే చెడగొడుతున్నారని విమర్శించారు. పట్టణంలోని బాబు క్యాంప్ లో గల వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ వారికి జీహాద్ పేరుతో సోషల్ మీడియాలో ప్రచారం అవుతు న్నట్లు తప్పుడు వార్తలను పోస్టు చేస్తున్నారన్నారు. వీటిని నమ్మొద్దని కోరారు. ఎవరో ఆకతాయిలు మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఒక లెటర్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పోస్టులు చేసిన వారిని త్వరలో గుర్తించి చట్టం ప్రకారం శిక్షిస్థామని చెప్పారు. ఈ విషయమై చుంచుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని వెల్లడించారు.

బీసీ కులగణన పేరిట భారీ మోసానికి తెరలేపిన వైసీపీ

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

యదార్థవాది, అమరావతి, 23 నవంబర్ : బీసీ కులగణన పేరిట వైసీపీ భారీ మోసానికి తెరలేపిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేసి బీసీలకు అందే లబ్ధి తొలగించేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రైవేటు సంస్థలకు బీసీల సమాచారమిచ్చి తమ బతుకులు తాకట్టు పెడుతున్నారన్నారు. మోసపూరిత రాజకీయాలతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని చేసే ప్రయత్నమే సామాజిక బస్సు యాత్రలు అని పేర్కొన్నారు. బీసీలను బానిసలుగా జగన్మోహన్ రెడ్డి దిగజార్చారన్నారు. వైసీపీ బీసీల పోరాట కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

కాంగ్రెస్ వస్తే.. ఇన్నాళ్లు చేసింది వృథా

(మొదటి పేజీ తరువాయి భాగం)

నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కష్టపడి అభివృద్ధి చేసుకున్నామని, తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణే నంబర్ వన్‌గా ఉందని పేర్కొన్నారు. మిషన్ భగీరథకు ముందు తాగునీటి కోసం మహిళలు బోరింగులు కొట్టి అవస్థలు పడేవారని.. ఇప్పుడు మారుమూల గ్రామాలు, తండాల్లోని ఇళ్లలోకి సురక్షిత మంచినీరు వస్తోందన్నారు. గత పదేళ్లలో ఘర్షణలు, కర్ఫ్యూలు లేవని, అందరం కలిసి సంతోషంగా ఉంటున్నామన్నారు. దేశంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, తాను బతికి ఉన్నంత కాలం తెలంగాణ సెక్యులర్ రాష్ట్రంగా ఉంటుందని పేర్కొన్నారు.

రికార్డుల పకడ్బందీగా ఉండాలనే ధరణి

ధరణితో రైతుల భూములు సురక్షితంగా ఉన్నాయని, కాంగ్రెస్ నేతలు లేనిపోని పంచాయితీలు పెట్టాలని చూస్తున్నారని, వారి బుద్ధి ఇంకా మారలేదని మండిపడ్డారు. "భూ రికార్డులు పకడ్బందీగా కొనసాగించేందుకు ధరణి తెచ్చాం. భూములపై పెత్తనం పరంగా ప్రభుత్వానికి ఉన్న అధికారులను తొలగించి, ఆ రైతులకు ఆ హక్కులిచ్చాం. రైతు తన బొటనవేలు పెడితేనే పట్టా భూముల యాజమాన్యం మారుతుంది. రైతు బొటనవేలు వేయకుండా రైతుల యాజమాన్యాన్ని మార్చే అధికారం ప్రభుత్వంలో సీఎంకు కూడా లేకుండా చేశాం. ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు భూమాత తెస్తామని అంటున్నారు. అది.. భూమాతనా? భూ మేతనా?" అని ప్రశ్నించారు. ధరణి తీసేస్తే ఒకరి భూమి మరొకరికి రాసి ఇబ్బందులు పెడతారని, రైతుబంధు డబ్బులు రావని, పహాణి నకళ్ల కోసం తహసీల్దార్, వ్యవసాయ కార్యాలయల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కత్తి ఒకరికిచ్చి యుద్ధం మరొకరిని చేయాలంటే కుదురుతుందా? అని ప్రశ్నిస్తూ.. రైతులు సహా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్ఎస‌కే అధికారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల గుణగణాలేమిటి? అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? మళ్లీ ఇస్తే ఏం చేస్తారు? రాయి ఎవరు? రత్నమెవరు? అనేవి ఆలోచించాలని.. సభల్లో తాను చెప్పిన అంశాలను ఊర్లోకి వెళ్లిన తర్వాత ఎక్కడికక్కడ కూర్చొని చర్చ పెట్టాలని.. ఓటేసే విషయంలో ఎవరో చెప్పారని గడబిడ కావొద్దని సూచించారు.

కందుకూరు వరకు మెట్రో పొడిగిస్తాం

మైనారిటీల కోసం పహడిషరీఫలో ఐటీ పార్క్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని మహేశ్వరం సభలో కేసీఆర్ చెప్పారు. కొంగరకలాన్‌లో ఫాక్స్ కంపెనీతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయని, స్థలం కావాలని కంపెనీ వాళ్లు అడుగుతున్నారని, స్థలమిస్తే రెండు, మూడు లక్షల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. బడంగ్‌పేట, జల్‌పల్లి, తుక్కుగూడల పరిధిలో నీటి ముంపు సమస్యను పరిష్కరించామని చెప్పారు. సబితమ్మ హుందాతనంతో ఉంటారని, భూదేవికి ఉన్నంత ఓపిక ఉంటుందని ప్రశంసించారు. సబితా ఇంద్రారెడ్డిని మళ్లీ గెలిపిస్తే కందుకూరు వరకు మెట్రో పొడిగిస్తామని హామీ ఇచ్చారు.

వికారాబాద్ సభలో మాట్లాడుతూ జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చామని, త్వరలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కోర్సులు వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లాకు ఏడాదిలోగా పాలమూరు ఎత్తిపోతల పథకం కింద నీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను మళ్లీ గెలిపిస్తే వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని దళిత కుటుంబాలందరికీ ఒకేవిడతలో దళితబంధు ఇస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్ సభలో మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వస్తే కాళేశ్వరం ద్వారా జహీరాబాద్, నారాయణఖేడ్‌లో సాగు భూములన్నీ సస్యశ్యామలం చేసుకుందామని చెప్పా రు. సంగమేశ్వర, బసవేశ్వర పథకాల ద్వారా జహీరాబాద్, నారాయణఖేడ్‌కు నీరు అందిస్తామని చెప్పారు. పటాన్‌చెరులో గాలి, నీరును కాలుష్యం చేసిన ఘనత కాంగ్రెసదేనని, తాము ఈ ప్రాంతం బ్రాండ్ పెంచేలా మౌలిక వసతులపై దృష్టిపెట్టామని కేసీఆర్ చెప్పారు.

మంత్రి గంగుల కమలాకర్ దుష్ప్రచారం చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. తాను అక్రమాస్తులు సంపాదించానని మంత్రి గంగుల తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అక్రమాస్తులను నిరూపిస్తే ప్రజలకే ఇచ్చేస్తానన్నారు బండి సంజయ్. భారీ వర్షాలతో కరీంనగర్ చుట్టుప్రక్కల గ్రామాల్లో పంట నష్టపోయిన రైతులకు ఇంతవరకు రూ. 10 వేలు ఇవ్వలేదు గానీ.. పంజాబ్ రాష్ట్రానికి పది లక్షల సాయం చేశారని బీఆర్ఎస్ సర్కార్‌పై బండి సంజయ్ ధ్వజమెత్తారు. ధాన్యం తరుగులో మంత్రి గంగుల కమలాకర్ పాత్ర లేదని.. ఆయన దేవుడి గుడిలో ప్రమాణం చేస్తారా? అంటూ సవాల్ విసిరారు. పండించిన ప్రతి ధాన్యం గింజను కేంద్ర ప్రభుత్వమే కొంటుంది. పేపర్ లీకేజ్ వల్ల తెలంగాణలో ఎంతోమంది విద్యార్థులు నష్టపోయారు. వారికి మద్దతుగా తాను ధర్నా చేస్తే.. మంత్రి గంగుల కమలాకర్, సీఎం కేసీఆర్ జైలుకు పంపారని బండి సంజయ్ తెలిపారు. తన మీద కక్ష్య కట్టి 74 కేసులు పెట్టారని ఎద్దేవా చేశారు. గంగుల కమలాకర్ డబ్బులను నమ్ముకుని కరీంనగర్‌లో పోటి చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ. 7 వేల కోట్ల నిధులను అభివృద్ధి కోసం తీసుకొచ్చినట్టు ప్రజలకు గుర్తు చేశారు బండి సంజయ్.

ప్రభుత్వం బీజేపీదే

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తన ప్రచారంలో జోష్ పెంచింది. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను ప్రచారకులుగా నియమించింది. ఇందులో భాగంగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్ మాట్లాడుతూ.. 'కేసీఆర్ కుటుంబ పాలనకు సమయం ముగిసింది. తెలంగాణ ప్రజలు ఆ పార్టీని ఓడించబోతున్నారన్నారు. కేసీఆర్ విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డాడని ఆరోపించారు.

ప్రాజెక్టలను నాణ్యత లేకుండా నిర్మించారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ యేతర ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రధాని మోడీ ఈ రాష్ట్ర అభివృద్ధికి సహకరించారన్నారు. మోడీ హయాంలో విదేశీ మారకం విలువ రికార్డ్ స్థాయిలో పెరిగిందని కీర్తించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లిం రిజర్వేషన్లపై ఓవైసీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలీదని' ఎద్దేవా చేశారు.తెలంగాణ సమాజం ఆయన మాటలు నమ్మే పరిస్తితిలో లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రైలు ప్రయాణ సమయం తగ్గడంతో పాటూ ప్రమాదాలు కూడా తగ్గాయన్నారు. రైల్వేలను మరింత విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ ఇన్స్‌స్టిట్యూట్‌లతోపాటూ వైద్య కళాశాలలను ఇచ్చామన్నారు. పసుపు రైతులను ఆదుకునేదుకు ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేయాలని ప్రధాని సంకల్పించినట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనులను చేసేందుకు బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి అధికారం ఇస్తే మరింత అభివృద్ధితో పాటూ సంక్షేమాన్ని అమలు చేస్తామన్నారు

బీసీ ముఖ్యమంత్రితోనే ప్రగతి సాధ్యం

యదార్థవాది, నల్గొండ, 23 నవంబరు : : తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సి ఉందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. కొత్తగూడెం, సూర్యాపటల్లో జరిగిన బహిరంగసభల్లో బహిరంగసభల్లో పవన్ మాట్లాడారు. నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగింది.. ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్గొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్ఫూర్తి..తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలి.. మోడీ నాయకత్వంలో దేశంలో అందరికి సమానత్వం నినాదంతో పాలన సాగుతుంది.. జనసేన మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతిస్తుందని ప్రకటించారు. తెలంగాణ ప్రచార సభల్లో పవన్ జై తెలంగాణ నినాదంతో ప్రసంగం ప్రారంభిస్తున్నారు. జన్మ నిచ్చిన తెలంగాణ జై తెలంగాణ అన్నారు పవన్. తెలంగాణలో మాట్లాడే అవసరం వచ్చిందన్నారు. పోరాట స్ఫూర్తి నీ ఇచ్చిన తెలంగాణ? అణగారిన తెలంగాణ కోసం తను అండగా వుంటానని.. వెనకడుగు ఎప్పుడు వేయనని అన్నారు. తెలంగాణలో వున్న పోరాట స్ఫూర్తి.. దేశమంతా వుంటే అవినీతి ఎప్పుడో వెళ్ళిపోయేదని అన్నారు. మీకు వెన్నంటి నిలబడే పార్టీలు తెలంగాణలో కావాలన్నారు. బీజేపీ పరిపాలన జరుగుతున్న రాష్ట్రాల్లో బీసీలకు ప్రాధాన్యత ఉందన్నారు. గద్దరన్నకు చెప్పిన మాటకు నిలబడుతానని.. గద్దర్ ఆత్మ శాంతిగా వుండాలంటే ఆయన ఆశయాలను సాధించాలని గుర్తుచేసుకున్నారు. నిధులు నీళ్ళ నియామకాలు కోసం పోరాటం చేశారని అన్నారు. తన మద్దతు నిర్ణయం నరేంద్ర మోడీ కి వుంటుందని స్పష్టం చేశారు. కేసీఆర్ మీద గౌరవం, కేటీఆర్ మీద నమ్మకం వుందన్నారు. అయితే బీజేపీ వల్లనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 5 ఏళ్లకి ఒక్కసారి మాత్రమే ఎన్నికలు రావాలని.. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బాగుంటుందని ప్రజలకు సూచించారు. తను లేకపోయినా తెలంగాణలో జనసేన వుంది అంటే ఇక్కడి కార్యకర్తల కృషి నాది మానవత్వం అన్నారు. సనాతన ధర్మం సోషలిజం రెండు ఒకే.. దానిలో వుండే విధంగా చేసిన దాశరథి నాకు స్ఫూర్తి అన్నారు. సనాతన ధర్మం సోషలిజం రెండింటినీ నేను నడిపిస్తా అన్నారు. మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతు జనసైనికులు ఇవ్వాలని అన్నారు. బీఆర్ఎస్ నీ ఎందుకు తిట్టలేదు అంటే ఆంధ్ర లో మాదిరిగా బాగా తిరగలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1200 మంది తెలంగాణలో బలి దానాలు జరిగాయన్నారు. ప్రతి చోట జన సేనకు బలం వుందన్నారు. నీళు నిధులు నియామకాలు నినాదంతో పలు పార్టీలు కష్టపడ్డాయన్నారు.'నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగితే ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్లగొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్ఫూర్తి. తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలి. మోడీ నాయకత్వంలో దేశంలో అందరికీ సమానత్వం అనే నినాదంతో పాలన సాగుతుంది. జనసేన మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతిస్తుంది" అని

సూర్యాపేటలో పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే అవినీతి పోతుందని భావించామన్నారు. గత పాలకులు చేసిన తప్పే మళ్ళీ జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ చుట్టే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. లెఫ్ట్ మిత్రులతో మాట్లాడుతూ వుంటానని అన్నారు. లెఫ్ట్ పద్దతిలోనే తను.. జనసేన పని చేస్తుందని అన్నారు.

ప్రజాసేవ కోసం వచ్చా

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ, జనసేన అభ్యర్థులకు మద్దతుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జై తెలంగాణ అంటూ పవన్ కళ్యాణ్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. జిల్లాలోని బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన తెలంగాణలో ధర్మ యుద్ధం చేద్దామని పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగిందని.. ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్గొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలన్నారు.మోడీ నాయకత్వంలో దేశంలో అందరికి సమానత్వం నినాదంతో పాలన సాగుతుందన్నారు. జనసేన మనస్ఫూర్తిగా బీజేపీకి మద్దతిస్తుందని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణలో అడపడుచుల ఆదృశ్యం ఎక్కువైంది, మహిళలపై ఆగడాలు ఎక్కువయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బండెనక బండి కట్టి అని గజ్జెకట్టి పాడిన గద్దర్ స్ఫూర్తితో సమానత్వ సమాజం కోసం పాటుపడదామన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలన్నారు. ఆ దిశగా జనసేన కృషి చేస్తోందన్నారు. తెలంగాణ యువత పోరాట స్ఫూర్తితో ఆంధ్రాలో పోరాటం చేస్తున్నామన్నారు. జన్మనిచ్చిన తెలంగాణాకు సేవ చేయాలనే వచ్చానన్నారు. మనస్ఫూర్తిగా ఘన స్వాగతం పలికింది మద్దతుదారులంతా బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని ఆయన సూచించారు.

కేసీఆర్ బక్కోడే కాదు..భూ బకాసురుడు

యదార్థవాది, మెదక్, 23 నవంబరు : తెలంగాణను కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ బక్కోడు కాదని.. భూ బకాసురుడు అని అన్నారు. ఆయన ఫామ్ హౌస్ లో పడుకునే కుంభకర్ణుడు అని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు."ఈ ప్రాంతానికి ఇవ్వాల్సిన నిధులను కేసీఆర్ సిద్దిపేటకు తరలించకుండా చెరుకు ముత్యం రెడ్డి కొట్లాడిండు. కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది. దుబ్బాకకు నిధులు రాకుండా సిద్దిపేటకు తరలించుకుపోవడం మామా, అల్లుళ్లకు అలవాటైంది. కేంద్రం నిధులు తెచ్చి రఘునందన్ రావు దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారు. మూడేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకోని రఘునందన్ కు మళ్లీ ఓటు అడిగే హక్కు లేదు. ఈ ప్రాంతానికి 10వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసి ఉంటే ఆయనకు ఆ హక్కు ఉండేది. పార్టీ రాజకీయ కుమ్ములాటల్లో బిజీగా ఉండు తప్ప... ఈ ప్రాంత అభివృద్ధికోసం చేసిందేమీ లేదు.కొత్త ప్రభాకర్ రెడ్డి పేరులోనే కొత్త ఉంది తప్ప.. ఆయన పాతచింతకాయ పచ్చడే. దొర గడీలో కాపలా ఉండే ప్రభాకర్.. ఎందుకు దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేయలేదు? ఎందుకు దుబ్బాకకు నిధులు తెప్పించలేదు? ఎందుకు ఈ దుబ్బాకకు పీజీ కాలేజీ తీసుకురాలేదు? ఎందుకు ఇక్కడి ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదు. పదేళ్లుగా ఎంపీగా ఉన్న ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేం లేదు.. కేసీఆర్ గడీలో పెద్ద జీతగాడిలా.. బంట్రోతులా పనిచేశాడు తప్ప. దుబ్బాక ఆత్మగౌరవాన్ని నిలబెట్టే ప్రయత్నం చేయలేదు. రఘునందన్ ను, కొత్త ప్రభాకర్ రెడ్డిని చూశారు. ఇక వాళ్లను చూడాల్సిందేం లేదు. నీతికి, నిజాయితీకి మారుపేరు చెరుకు ముత్యంరెడ్డి. అలాంటి ముత్యం రెడ్డి కొడుకు శ్రీనివాస్ రెడ్డిని గెలిపించండి. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం బంగారుమయంగా మారింది. తెలంగాణను కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారు. కేసీఆర్ బక్కోడు కాదు.. భూ బకాసురుడు.. ఫామ్ హౌస్ లో పడుకునే కుంభకర్ణుడు.ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. కేసీఆర్ కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం కట్టించడం ఖాయం.. దోచుకుంది కక్కించడం ఖాయం" అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

యదార్థవాది, ఆళ్లపల్లి – 23 నవంబర్ : ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామం లో విధికుక్కలు వీర వహారం చేస్తూ ప్రజలకు ప్రమాదకరంగా మారాయి. సుమారు 100 వరకు ఊర కుక్కలు విహారిస్తు జనాలను కటిస్తున్నాయి. ఇటీవలే ఈ కుక్కల దాడిలో చాలామంది గాయపడినట్లు గ్రామస్తులు వెల్లడించారు. సైకిల, మోటార్ సైకిల్ లపై వెళ్లే వాళ్లని వెంటపడటంతోపాటు దొరికితే కాటేస్తున్నాయి. గడచిన రెండు రోజుల్లో ఈ విధికుక్కలు నలుగురు చిన్నారులపై దాడి చేసి కారవాడంతో జనం భీతుల్లుతున్నారు. కుక్కల కాటుకు 8 ఏళ్ళ సాదు, 4 ఏళ్ళ శ్రీ నిత్య, 3ఏళ్ళ సహస్ర, 8 ఏళ్ళ అర్షాన్ లు గాయపడ్డారు. సంబంధిత అధికారులు ఎప్పటికైనా మేల్కొని తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

పలువురు బిఆర్ఎస్ లో చేరిక..

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మెచ్చా..

యదార్థవాది, అన్నపురెడ్డిపల్లి– 23, నవంబర్ : కాంగ్రెస్ పార్టీ నుంచి కొందరు బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. దింతో విరిని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గులాబీ కండువా కప్పి గురువారం అహ్వానించారు. మాజీ ఉపసర్పంచ్ పర్సా మాధవ రావు, పర్సా నాగ ప్రసాద్ లతోపాటు పలువురు కాంగ్రెస్ ను వదిలారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజా పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి బిఆర్ ఎస్ లో చేరినట్లు చెప్పారు.

అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. కేసీఆర్ అభివృద్ధి పితామహుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడన్నారు. ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని వివరించారు. కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, వాగ్గేల పూజా, సున్నం నాగమణి, జడ్పీటీసీ లావణ్య రామ్, భారత్ రాంబాబు, మారగాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి రాంబాబు, పెద్దగొండ్ల పుల్లారావు, పానుగంటి రాఘవులు, జివ్వాజి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మాజీ డీజీపీ అల్లుడు అరెస్ట్

యదార్థవాది, విజయవాడ, 23 నవంబర్ : ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ నండూరి సాంబశిరావును ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ట్రాఫిక్ చలాన్ల ద్వారా వసూలు చేసిన డబ్బుల్ని సొంత ఖాతాలకు మళ్లించుకున్నారనే అభియోగాలపై కొమ్మిరెడ్డిని అవినాష్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు.గత కొన్నేళ్లుగా ఏపీలో ప్రజల నుంచి వసూలు చేస్తున్న ఈ చలాన్ల సొమ్ముల్ని మాజీ డీజీపీ అల్లుడు అవినాష్ తన సొంత ఖాతాకు మళ్లించుకున్నాడు. ఈ వ్యవహారంలో పోలీసు శాఖకు భారీగా ఆదాయానికి గండిపడింది. కొమ్మిరెడ్డి అవినాష్‌ను ఎట్టకేలకు పోలీ సులు అరెస్టు చేశారు. నిందితుడికి చెందిన చెందిన 16 ఆస్తు లను సీజ్ చేశారు.ట్రాఫిక్ చలాన్ల వ్యవహారంలో ఉన్న లోపాలపై డీజీపీ అంతర్గత విచారణకు ఆదేశించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై పెనాల్టీలను 'రేజర్ 'పే' అనే పేమెంట్ గేట్‌వే ద్వారా డీజీ ఖాతాకు జమ చేయాల్సి ఉండగా ఒప్పందానికి విరుద్ధంగా నిందితుడు రేజర్ పేకు బదులు రేజర్ పీఈ అనే గేట్‌వే ఖాతాకు మళ్లించాడు. గుంటూరు జిల్లా మంగళగిరి పోలీసు స్టేషన్లో ఈ వ్యవహారంపై కేసు నమోదైంది. అవినాష్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశామని గుంటూరు ఐజీ పాలరాజు మీడియాకు వెల్లడిం చారు. 2018 నుంచి 2019 జనవరి వరకు రూ.36.58 కోట్ల ఈ- చలానా సొమ్మును అవినాష్ తన ఖాతాకు మళ్లించుకున్నట్లు తేలిందని చెప్పారు. ఈ కేసులో ఎ2గా ఉన్న రాజశేఖర్‌ను ఇప్పటికే అరెస్టు చేశామన్నారు. ప్రధాన నిందితుడు అవినాష్ కోసం ప్రత్యేక బృందాలు మూడు రాష్ట్రాల్లో గాలించి అరెస్టు చేశాయని తెలిపారు. ఇకపై ఎన్ఐసీ సర్వర్ల ద్వారా పోలీస్ చలాన్ల చెల్లింపులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐజీ వివరించారు.పోలీసు శాఖను మోసగించి మళ్లించుకున్న సగ దుతో పాటు మరికొంత సొమ్ము కలిపి రూ.41 కోట్లతో అమెజాన్ క్లౌడ్ సర్వీసెస్ సర్వర్లను కొనుగోలు చేసి దాని ద్వారా పలు రాష్ట్రాల్లోని కంపెనీలకు 52 రకాల సేవలు అందిస్తూ వ్యాపారాన్ని విస్తరించుకున్నారని ఐజీ వివరించారు. నిందితుడికి చెందిన రూ.18 కోట్ల విలువైన 16 ఆస్తులు జప్తు చేశామని, వ బహిరంగ మార్కెట్లో రూ.30 కోట్లకు పైగా ఉంటుందన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముదుచింతల పల్లి మండలంలోని అ ద్రాస్ పల్లి, ఉద్దేమర్రి, కేశవపూర్, లింగాపూర్ తండా, పోతారాం, నారా యణ పూర్,అనంతరం గ్రామాలలో ర్యాలీ (రోడ్ షో) ప్రచార సభ లో మంత్రి మల్లారెడ్డి పాల్గొ న్నారు. శామీర్ పేట్

మండలం బొమ్మరాసి పేట్ గ్రామంలో కు ప్రచారం చేయడం చేసారు. అయనకు గ్రామస్తులు గజమాల తో స్వాగతం పలికారు. గ్రామాలలో మంగళహరుతులతో మహిళాలు అపూర్వ స్వాగతం పలికారు. మహిళాలు యువకులు గ్రామస్తులు భారీగా తరలివ చ్చారు. మంత్రి మాట్లాడుతూ గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచింది. కేసీఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కే దక్కిందని అన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తాము. ఇప్పటికే సొంత నిధులతో నియోజకవర్గం లోని గ్రామాలలో రోడ్లు వేయించాను.గుడులు, మస్జీద్ లు కట్టివడం జరిగింది. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నానని అయన అన్నారు.

ఉద్యమకారులను మోసంచేశారు

యదార్థవాది, నిజామాబాద్, 23 నవంబరు : తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. గురువారం ఆయన నిజామాబాద్‌లో నిర్వహించిన సకల జనుల సంకల్ప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే తెలంగాణ రూపురేఖలు మారిపోతాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమైందని ఆరోపించారు. ఈ పదేళ్లలో ఆయన కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని విమర్శించారు. దళితబంధులో ప్రజాప్రతినిధులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తెలంగాణలో అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ హయాంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానానికి ఎగబాకిందన్నారు. గరీబ్ కల్యాణ్ యోజన ద్వారా 80 కోట్లమందికి ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నుంచి పలు రాష్ట్రాలకు విముక్తి కల్పించామన్నారు. అదే మాదిరి ఇక్కడ కూడా కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

నీళ్ళుంటే ఎలా..?

యదార్థవాది, శ్రీకాళహస్తి, 23 నవంబరు : సువర్ణముఖి నదిపై నిర్మించిన రామసేతు వంతెన సుందరీకరణ పనులు ఇటీవల పూర్తయ్యాయి 100 సంవత్సరాల చరిత్ర కల్గిన ఈ వంతెనను ముక్కంటి ఆలయం తరపున రూ 10 లక్షల వ్యయం తో సుందరంగా తీర్చిదిద్దారు వర్షం కురిస్తే వంతెన మీదకు చేరే నీళ్లు నదిలో పడకుండా ఎక్కడికక్కడ నిలబడి పోతున్నాయి ఈ కారణంగా క్రమేనా వంతెనపై వేసిన తారు అంతా లేచిపోయి మళ్లీ యధాతదా స్థితికి చేరే అవకాశం ఉంది అలాంటి పరిస్థితి తలెత్తకుండా అధికారులు నీటి నిల్వలు నిలబడకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంది.

బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి భాగం)

గెలిపించాలని కోరుతూ బౌద్ధ నగర్ డివిజన్ లో నిర్వహించిన రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు.డివిజన్లలో ను ఎల్ నారాయణ నగర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో భారీ ర్యాలీ వారసిగూడ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యత ఇచ్చిన మొదటి పార్టీ బీజేపి అని, ప్రధాని మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని,బిజెపి అధికారంలోకి రాగానే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సీఎం అవుతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని మోడీ వైద్య సహాయం కోసం రూ. 5 లక్షలు ను ఈ రాష్ట్రానికి రాకుండా కెసిఆర్ కెసిఆర్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చాక పొదుపు సంఘాలకు వడ్డీ లేకుండా రూ.20 లక్షలు ఋణ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు.ఇప్పటి వరకు ఈ రాష్ట్రంలో ఒక్క బీసీ సీఎం కాలేదు అని బిజెపి గెలిస్తే తొలి బీసీ సీఎం తెలంగాణలో అవుతారని పేర్కొన్నారు బీసీ లకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి రావాలి అని, బీసీ ప్రధానిగా మోడీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాడు అని తెలిపారు.కెసిఆర్ లాగా ఫాం హౌజ్ లో పడుకునే సీఎం రాడు అని బిజెపి ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం చేస్తాడు అని , ప్రభుత్వ పథకాలు అందరికీ వస్తాయి అని,పోలీస్ నిర్బంధం ఉండదు అని స్పష్టం చేశారు.బిజెపి అభ్యర్థి మేకల సారంగా పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎం ఆర్ పి ఎస్ గత 30 సంవత్సరాలుగ ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించామని, ఎస్సీ వర్గీకరణకు బీజేపి కట్టుబడి ఉంది అని,అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవహరించాలి

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

యదార్థవాది, జగిత్యాల, 23 నవంబరు : స్వేచ్ఛయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాలపై జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారులతో ఎస్పీ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని, ఆ ఎన్నికల పక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని,ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజు,పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తరువాతి రోజు పోలీస్ సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే వారి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ బస చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఆ యొక్క ప్రాంతాలపై పూర్తి పట్టు సాధించి ఎలాంటి సంఘటనలు

జరగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్క అధికారికి తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ మరియు బ్లూ కోల్ట్ సిబ్బంది పోలింగ్ కి రెండు మూడు రోజుల ముందు నుండి 24/7 పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పటిష్టమైన బందోబస్తు,కేంద్ర బలగాలు వినియోగం పై తగు సూచనలు సలహాలు చేశారు.పోలింగ్ కేంద్రాలలో సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మొబైల్ చెక్ పోస్టు లను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్, నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహిస్తూ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ(ఏఆర్) భీంరావు, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి,డీవి రంగారెడ్డి,ఎస్బీ,సీసీఎస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు

యదార్థవాది, జగిత్యాల, 23 నవంబరు : జగిత్యాల పట్టణంలో గత ఎన్నికలలో తక్కువ శాతం పోలింగ్ జరిగిన ప్రాంతాల్లో స్వీప్ ఆధ్వర్యంలో మెప్మా మహిళలకు, బిఎల్వోలకు, సిబ్బందికి ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ యాస్మిన్ బాషా సూచనలతో జిల్లా స్వీప్ అధికారి కె. లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో...గురువారం పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వీప్ జిల్లా అధికారి కె.లక్ష్మినారాయణ, పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీమతి సునీత, స్వీప్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఈ సందర్భంగా జిల్లా స్వీప్ అధికారి కె.లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనదని అందుకే అర్హులైన వారందరు తమ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మెప్మా మహిళలు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం, సక్షమ్, సి-విజిల్ , ఓటర్

హెల్ప్ లైన్ ఆప్ ల డౌన్ లోడ్, 1950 తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఓటరు స్లిప్పుల పంపిణీని ఇంటింటా త్వరితగతిన పంపిణీ చేయాలని ఈ సందర్భంగా బిఎల్వో లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసి రజిత, బిఎల్వోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

తలసరి ఆదాయంలో నెంబర్ వన్

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వేగంగా అభివృద్ధి సాధించినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. తొమ్మిదన్నరేళ్లలో తెలంగాణ ప్రగతి ప్రస్థానంపై హైదరాబాద్ లోని హోటల్ కాకతీయలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా ఉన్నారని, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో లక్ష్యాన్ని సాధించామని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఎంతో వృద్ధి సాధించామని, ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్న కేటీఆర్, ప్రజలపై ఒక్క పైసా భారం పడకుండా లక్ష్మి బ్యారేజీకి మరమ్మతు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో లక్షా 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, దీనిపై చర్చకు సిద్ధమని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. తమకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం ఏదైనా ఉందా.? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని, ఇందుకోసం రూ.37 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని, దీని స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ జల్ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రాజెక్టుల కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. నాలుగేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని నిర్మించినట్లు వెల్లడించారు. కాలువలు తవ్వి పాలమూరు ఎత్తిపోతల పథకాన్నీ పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయాల కోసం బద్నాం చెయ్యొద్దని కేటీఆర్ కోరారు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 20 రిజర్వాయర్లు, 20 లిఫ్టులని పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో సమస్యలు సర్వ సాధారణమని.. ప్రకాశం, ధవళేశ్వరం, కడెం జలాశయాల్లోనూ సమస్యలు వచ్చాయని తెలిపారు. సాగర్ కట్టిన తర్వాత కూడా లీకేజీ సమస్యలు వచ్చాయని చెప్పారు. రెండేళ్ల క్రితం శ్రీశైలం పంపులు కూడా నీట మునిగాయన్నారు. రైతుల ఆదాయం పెంచడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, పాడి పంటలపై దృష్టి సారించి వ్యవసాయాన్ని పండుగ చేసినట్లు వివరించారు. కాళేశ్వరం ద్వారా 45 లక్షల ఎకరాలకు 2 పంటలకు నీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కామధేను, కల్పతరువు అని దేశంలో ప్రతి ఒక్కరూ చెప్పక తప్పని పరిస్థితి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. హరితహారం కింద 273 కోట్ల మొక్కలు నాటామని, అటవీ విస్తరణ పెంపులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని స్పష్టం చేశారు. 'పలకతో రండి పట్టాతో వెళ్లండి' అనేది కేజీ టు పీజీ విద్య లక్ష్యమని కేటీఆర్ తెలిపారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామని, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కొత్త బడులు కట్టించినట్లు చెప్పారు. అందరికీ వైద్యం అందుబాటులో ఉంచామని వెల్లడించారు. 'ప్రతి జిల్లాలోనూ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశాం. ప్రపంచ ఐటీ గమ్యస్థానంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం. ఐటీ ఎగుమతులు రూ. 57 వేల కోట్ల నుంచి రూ.2.41 లక్షల కోట్లకు పెరిగాయి. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీని తీసుకెళ్లాం. నల్గొండలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం.' అని వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 'ధరణి' తీసేస్తామంటున్నారని, అలా చేస్తే పట్వారీ వ్యవస్థ మళ్లీ వస్తుందని పేర్కొన్నారు. ఇది ప్రజలు గమనించాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి ఉంటే రాష్ట్రంలో అంధకారంలో ఉంటుందని, హస్తం పార్టీకి పవర్ ఇస్తే, ప్రజల పవర్ తీసేస్తారని ఎద్దేవా చేశారు. కరెంట్ కావాలో, కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి కొనసాగుతుందని స్పష్టం చేశారు

తాళి కట్టి... విద్యార్థినిని రేప్

యదార్థవాది,ఏలూరు, 23 నవంబరు :విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడే దారి తప్పాడు. కూతురు వయసున్న విద్యార్థినిని ప్రేమిస్తున్నానంటూ మాయ మాటలు చెప్పి అపహరించి బాలికకు తాళి కట్టాడు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన ప.గో జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భీమవరం రూరల్ మండలం తాడేరు గ్రామానికి చెందిన పురెళ్ల సోమరాజు జిల్లాలోని యడగండి మండలంలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అదే స్కూల్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థినిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ట్రాప్ చేశాడు. ఈ నెల 19న బాలికను అపహరించి తన స్వగ్రామానికి తీసుకెళ్లి, ఆమెకు తాళి కట్టాడు. అనంతరం పెళ్లి పేరుతో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక కనిపించక పోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక అచూకీ తెలుసుకున్న తల్లిదండ్రులు విషయం తెలుసుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించారు. బాధిత బాలిక, తల్లిదండ్రులతో కలిసి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితునిపై ఫోక్సో, బాల్య వివాహ నిరోధక చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కోసం దిశ డీఎస్పీ ఎన్.మురళీకృష్ణను నియమిస్తూ ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాలు జారీ చేశారని ఆకివీడు సీఐ కె.సత్యనారాయణ వెల్లడించారు.

వైరల్ అవుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా నిలబడుతున్నందున సొంతంగా మేనిఫెస్టోను విడుదల చేసింది. ఆ మేనిఫెస్టోలో నిరుద్యోగుల అంశాలకు సంబంధించి కీలక హామీలు ఇచ్చారు.

శిరీష మ్యానిఫెస్టోలోని ప్రధాన అంశాలు:

1. నిరుద్యోగం అంశంపై అసెంబ్లీలో ప్రశ్నలు అడుగుతాను
2. పేదలకు ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తాను
3. ఆర్టికల్ 41 నిరుద్యోగులకు అందాల్సిన హక్కుల కోసం పోరాటం
4. ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు
5. ఉచిత విద్య , వైద్య సంరక్షణకు మద్దతు
6. నిరుద్యోగుల కోసం ప్రత్యేక కోర్సు ? ఉచిత కోచింగ్ కు ప్రయత్న
7. ఉన్నత విద్య కోసం యువతకు ఉచిత కోచింగ్ అవకాశం

డిగ్రీలు చదివినా ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదని.. అందుకే దృష్టి సారిస్తోందంటూ అప్పట్లో ఫేమస్ అయిన శిరీష అలియాస్ బర్రెలక్క వీడియో తీసింది. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన శిరీష తన వీడియోతో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఇలా చేస్తోందని అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయడంతో శిరీషకు నిరుద్యోగుల నుంచి భారీ మద్దతు లభించింది. అప్పటి నుంచి శిరీషకు బర్రెలక్క అనే పేరు వచ్చింది. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగుల తరపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో పాటు ఎన్నికల ప్రచారంలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయనకు ప్రజలు, యువత నుంచి మద్దతు కూడా లభిస్తోంది.

కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శిరీష (బారెలక్క), ఆమె తమ్ముడిపై కొందరు దుండగులు దాడి చేశారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తుండగా తమ్ముడిపై దుండగులు దాడి చేశారు. ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బర్రెలక్క ఏడుస్తూ చెప్పింది. ప్రజల మద్దతు పెరిగే కొద్దీ ఓట్లు చీలిపోతాయని ప్రత్యర్థులు ఇలాంటి దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. తమ్ముడిపై దాడి చేసి గాయపర్చడం దుర్మార్గమని వాపోయాడు. నిరుద్యోగులకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువకులు, నిరుద్యోగుల తరపున స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తనకు, తన కుటుంబానికి ఆపదలో ఉన్నందున పోలీసు రక్షణ కల్పించాలని కోరారు. దాడి ఘటనపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని బర్రెలక్క తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా వెనక్కి తగ్గేది లేదన్నారు. నిరుద్యోగ యువత కోసం పోరాడతానని కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి శిరీష అలియాస్ బర్రెలక్క అన్నారు. మరోవైపు బరేలక్కా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఆమెకు ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది.

బీఎస్పీ దళిత పార్టీ

యదార్థవాది, కరీంనగర్, 23 నవంబరు: బీఎస్పీ తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రవీణ్ కుమార్ అని బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ మాయావతి పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన బీఎస్పీ బహిరంగ సభలో ఆమె వ్యాఖ్యానించారు. అన్ని సామాజిక వర్గాల వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఎస్పీ అని ఆమె తెలిపారు. మండల్ కమిషన్‌ను ఆపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ అని ఆమె వెల్లడించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన బీఆర్ఎస్ పార్టీ అని మాయావతి విమర్శలు గుప్పించారు. ఉత్తర ప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలో ఉన్నపుడు భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీఎస్పీ అధికారంలోకి వచ్చిన తరువాత భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు. 30న జరిగే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీని గెలిపించాలని బీఎస్పీ చీఫ్ మాయావతి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

'హర్ దిల్ మే -సబ్ జగన్ కే సాత్' కరపత్రాలు ఆవిష్కరణ

యదార్థవాది, తిరుపతి, 23 నవంబరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్ర వైఎస్సార్సీపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మరియు మైనారిటీ అధ్యక్షులు వి . ఖాదర్ బాషా సూచనలతో తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ . సిరాజ్ బాషా తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ ... శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో హర్ దిల్ మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ కరపత్ర ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా దివంగత నేత డా ; వై యస్ రాజశేఖరెడ్డి మైనారిటీలపై చూపిన ప్రేమను తలుచుకుంటూ, మైనార్టీల సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం చేస్తా అని తెలుపుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలంటే కపట ప్రేమను చూపేవారని దానికి నిదర్శంగా 4 ఏళ్లలో ఒక్క మైనార్టీకు కూడా క్యాబినెట్లో అవకాశం కల్పించలేదని, చివరి సంవత్సరం మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు.అలానే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అలా కాకుండా మొదట్లోనే కేవలం మంత్రిత్వ శాఖ మాత్రమే కాకుండా కలలో కూడా ఊహించని విధంగా ఒక మైనార్టీ ఎమ్మెల్యేకు ఉపముఖ్యమంత్రి స్థానాన్ని , ఎం ఎల్ సీ లు , చైర్మన్ లు, మార్కెట్ యార్డ్ చైర్మన్,మున్సిపల్ చైర్మన్ లు ఇంకా మరెన్నో పదవులు కట్టబెట్టారని తెలిపారు. అందుకు కృతజ్ఞతగా మన ముస్లిం మైనార్టీ సోదరులంతా వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు మజీదే మోహమ్మదియా ఉ మదీనా మజీద్. మసీదుల ముతవల్లిలు ఇమాంలు ముస్లిం మత పెద్దలు , వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . . కరీముల్లా మహమ్మద్ అలీ లాల్ బాషా అబ్దుల్ హమీద్ మొహమ్మద్ గౌస్ దావూద్ తదితరులు పాల్గొన్నారు.

తీసుకుంటా అన్నాడు. అక్కడికి వెళ్లి నేను ఓ మీటర్ పెడితే బోర్లాబొక్కల పడ్డాడు. మరి రాజకీయ సన్యాసం ఎందుకు తీసుకోలేదు. ఉత్తమ్ కాంగ్రెస్ గెలవకపోతే నేను గడ్డమే తీయను అన్నాడు. కేసీఆర్ 88 సీట్లతో గెలిస్తే ఇద్దరు మాట తప్పారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళవి మేకపోతు గాంభీర్యాలని విమర్శించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వెండి, కాంస్య పతకాలు సాధించిన ఎల్ఎఫ్ఎస్ విద్యార్థులు

యదార్థవాది, కోరుట్ల, 23 నవంబరు : కరీంనగర్ అంబెడ్కర్ స్టేడియంలో అల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ (సిఎస్కేఐ) 2023 వారి ఆధ్వర్యంలో ఈ నెల 17,18,19 తేదీల్లో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (2వ తరగతి) వెండి, కాంస్య పతకాలు, కుందారపు భన్సీధర్ (5వ తరగతి) కాంస్య పతకాలను జాతీయ స్థాయిలో అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షణకు కరాటే విద్య దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అవినీతిపై హైకోర్టు విచారణ

(మొదటి పేజీ తరువాయి భాగం)

ప్రయోజన వ్యాజ్యంపై గురువారం విచారణ జరిగింది. ఇరువైపు వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి తదుపరి విచారణ డిసెంబర్ 14కు వాయిదా వేశారు. ప్రభుత్వం తరుపున ఏజీ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదనలు వినిపించారు. ప్రజా ప్రయోజనం లేకుండానే పర్సనల్ ఇంటెన్షన్‌తో పిటిషన్ వేశారని, అసలు ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు. పిటిషన్ వేసిన తర్వాత కూడా 'ప్రభుత్వ అవినీతి' అంటూ మీడియాలో రఘురామకృష్ణంరాజు మాట్లాడారని అభ్యంతరం వ్యక్తం చేశారు.రఘురామ కృష్ణంరాజు తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు వాదనలు వినిపించారు. పిటిషన్ దాఖలు చేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని ఆరోపించారు. అయితే మధ్యలో అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుంటూ పిల్‌పై విచారణ అర్హత లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ అర్హత ఉందని మురళీధర్ రావు వాదనలు వినిపించారు. దీంతో పిటిషన్‌పై విచారణ చేపడతామని హైకోర్టు తేల్చి చెప్పింది. అసలు ఇందులో ఉన్నతాధికారులు ఉండటంతో అందరికీ నోటీసులు ఇచ్చి వారి అభిప్రాయాలు తెలుసుకుందామని ధర్మాసనం పేర్కొంది. పిల్‌లో ప్రతి వాదులుగా వున్న 46 మందికి నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ ఈ మేరకు వాయిదా వేసింది.

డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ అన్నారు. గురువారం ఢిల్లీ నుండి సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ మాట్లాడుతూ, నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని. అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో

అక్రమ డబ్బు మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సి విజల్ యాప్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100% , గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60% వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ధరల నియంత్రణ సాధ్యం

యదార్థవాది, అశ్వారావుపేట, 23 నవంబర్ : తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసర ధరలు నియంత్రణలోకి రావాలంటే కేవలం ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు జూపల్లి రామేష్ తుమ్మా రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణలు అన్నారు. గురువారం పేరాయిగూడెం,మోదల్ కాలనీ,పుల్లల కాలనీలలో కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, రైతులకు రూ.15వేలు రైతు బంధు, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం, పేద మహిళలకు నెలకు రూ.2500లు సహాయం వంటి అనేక సంక్షేమ పథకాలు అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేసారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

పేరాయిగూడెంకు చెందిన సోసైటి డైరక్టర్ కలపాల బాబురావు, ఏలేటి ఏసురత్నంతోపాటు మరి కొంత మంది బుధ వారం రాత్రి కాంగ్రెస్‌నాయకులు జూపల్లి రమేష్; తుమ్మా రాం బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, నార్లపాటి రాములు, డా గౌసుద్దీన్ సమక్షంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే సమా జం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారా యణ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పేరాయిగూడెం ఎంపిటిసి మిండా హరిబాబు, తగరం ముత్తయ్య, నార్లపాటి నాగరాజు, నార్లపాటి దివాకర్ సోమరాజు, శ్రీనివాసరావు,తగరం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి లేదు

(మొదటి పేజీ తరువాయి భాగం)

పాటు దేశంలోని కుటుంబ పాలనకు ముగింపు పలకాలని జేపీ నడ్డా అన్నారు. అత్యధిక మైనారిటీలు తెలంగాణలో ఉన్నారని, ధరణి పోర్టల్ కేసీఆర్ ఆక్రమణలకు పోర్టల్‌గా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కి ఏటీఎంగా మారిందని, దళితబంధు లాంటి పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేసీఆర్ ఊహా లోకంలో కట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రకటించారు. దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తాం' అని జేపీ నడ్డా హామీ ఇచ్చారు.

నలభై ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదే

- పదవులిచ్చి గౌరవిస్తే పైసల కోసం మోసం చేసిండ్లు
- ప్రజల కోసం కాదు స్వప్రయోజనాల కోసమే పార్టీలు మారుతుండ్లు
- ప్రభుత్వ పథకాలతో పాటు సొంతంగా సేవలు చేస్తానని హామీ ఇస్తున్నా
- నేను పని చేయని ఊరు లేదు...నా సాయం అందని కుటుంబం లేదు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

యదార్థవాది, మంథని, 23 నవంబరు : నలభై ఏండ్ల మీ కలలను సాకారం చేసిన చరిత్ర నాదేనని, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన అనేక అభివృద్ధి పనులను నాలుగేండ్లలో చేసి చూపించానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మంథని మండలం విలోచవరం, పోతారం,ఉప్పట్ల గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో పాలకులు ప్రజల కష్టాలు, కన్నీళ్లు పట్టించుకోలేదన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అయితే గ్రామాలు ప్రగతిబాటలో పయనించాలని ఆలోచన చేస్తూ ఇక్కడి స్థానిక నాయకులను ప్రోత్సహిస్తే కోట్లాది రూపాయలు సంపాదించుకుని పార్టీలు మారుతున్నారని అన్నారు. స్థానికంగా ప్రజల నుంచి తిరస్కరించబడి, రాజకీయ భవిష్యత్ లేకుంటే అన్నా నీవే దిక్కు అంటూ వస్తే నమ్మి అన్నం పెడితే సున్నం పెట్టాడని ఆయన వివరించారు. బీసీలు,ఎస్సీలు ఎదుగాలని, సమాజంలో మంచి గౌరవించబడాలని ఆలోచన చేసి పదవులు ఇస్తే పైసల కోసం మోసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు మారడానికి ఒక సమయం, ఒక లెక్క ఉంటుందని, కానీ ఇక్కడ మాత్రం నాయకులు అమ్ముడు పోయి ఊర్లకు చెడ్డపేరు తీసుకువస్తున్నారని అన్నారు. విలోచవరం గ్రామానికి చెందిన ఓ నాయకుడిని ఆదరించి అన్నం పెడితే ఈ ఊరిలో అభివృద్ధిని అడ్డుకున్నాడని, కేవలం పైసల కోసం ఇక్కడి సర్పంచ్‌ను సైతం ఇబ్బంది పెట్టాడని అన్నారు.

గొప్ప పదవులు వస్తే ఊరికి ఉపకారం చేయాలని, అక్కడి సర్పంచ్‌కు సహకారం అందించేలే కానీ అభివృద్ధిని అడ్డుకోవడ్డని హితవు పలికారు. పది మంది ఎంపీటీసీలు ఛీ కొట్టితే ఒక్క ఎంపీటీసీకి డబ్బులిస్తే నా పదవి ఉంటదని చెప్పితే లక్ష రూపాయలు తానే ఇచ్చానని, ఆ పైసలు ఇస్తే తీసుకుని ఈనాడు పార్టీ మారి నీతులు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. వీళ్లంతా ప్రజల కోసం పార్టీలు మారడం లేదని, కేవలం స్వప్రయోజనాల కోసమే పార్టీ మారుతున్నారని, రేపు మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్లీ ఇక్కడికే వస్తారన్నారు. ఇలాంటి నాయకుల గురించి ప్రజలు ఆలోచన చేయాలని ఊరికి కలంకం తెచ్చే నాయకులను ఊరి బయటనుంచే వెళ్లగొట్టాలన్నారు. లీడర్ అంటే ఆదర్శంగా ఉండాలని, దాసరి లక్ష్మి లాంటి దళిత బిడ్డకు లక్షలు ఇస్తామని తిరిగితే లక్షలు వద్దని తన వెంటే తిరుగుతుందని, ఇది లీడర్ లక్షణమని, కులం కాదు గుణం గొప్పదని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తనతో పాటు తిరిగే నాయకులకు సైతం పదవులు ఉండాలని గౌరవంగా ఉండాలని ఆలోచన చేస్తానని, సురేష్‌లాంటి ఎస్సీ బిడ్డను పక్కకు పెట్టుకోవడం తప్పా అని ప్రశ్నించారు. ఎస్సీ బీసీలు ఎదిగితే ఓర్చుకోలేని వాళ్లు ప్రజలకు ఏం మంచిచేస్తారని ఆయన ప్రశ్నించారు. అన్నం పెట్టిన కంచంలో మన్ను పోసిన చరిత్ర కల్గిన నాయకుల గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేయాలని, ఈనాడు ఇక్కడ ద్రోహం చేయనోళ్లు రేపు అక్కడ ద్రోహం చేయరని గ్యారేంటీ ఏంటన్నారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ఏ రాజకీయ చరిత్ర లేకున్నా మీ ఆశీర్వాదంతో ఈ స్థాయికి ఎదిగానన్నారు.

నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే గొల్లపల్లి నుంచి ముకునూరు వరకు అభివృద్ధిపనులు చేయని గ్రామం లేదని, నా సాయం అందని కుటుంబం లేదన్నారు. పోతారం, విలోచవరం, ఉప్పట్లలాంటి గ్రామాల ప్రజలు అనేక ఏండ్లు గంగ రోడ్డు కోసం ఎదురుచూశారని, ఆనాడు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రిగా ఉన్న సమయంలో గంగ రోడ్డు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించాలన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ఊర్లకు గంగ రోడ్డు వేయించానని, గ్రామాల్లో బురదరోడ్డు లేకుండా సీసీ రోడ్లు వేయించానని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆనాడు ముకునూరు, నీలంపల్లి గ్రామాలకు చెందిన ఆడబిడ్డలు ప్రసవం కోసం పెద్దంపేట వాగు దాటలేక అక్కడే ప్రసవిస్తే బిడ్డ బొడ్డు పేగును బందరాళ్లతో కొట్టి తెంపిన సందర్భాలు ఉన్నారని, ఆడబిడ్డల కాన్పు కష్టాలు పట్టించుకోని చరిత్ర కాంగ్రెస్ పాలకులదేనన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పెద్దంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ఆడబిడ్డల కాన్పు కష్టాలు తీర్చానని, అలాగే అనేక వాగులపై వంతెన నిర్మాణాలు చేసి రాకపోకలు మెరుగుపర్చామన్నారు.

హైదరాబాద్, 23 నవంబరు: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న తొలి, మలి దశ, ఉద్యమ కారుల ప్రత్యేక సమావేశం ఈనెల 25వ తేదీన హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రజా సమితి పార్టీ అధ్యక్షురాలు నీరా కిషోర్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక సమావేశానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న తొలి, మలి దశ,ఉద్యమకారుల తరలిరావాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నీరా కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం పోరాడిన తొలిదశ, మలిదశ ఉద్యమకారుల విషయంలో ఎటువంటి సహాయం చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉద్యమకారులందరికీ పెన్షన్, ఇండ్లస్థలాలు, ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిన నేపథ్యంలో నిర్వహించనున్న సభకు అందరూ రావాలని నీరా కిషోర్ అన్నారు. ఉద్యమకారులందరూ తమతోపాటు ఆధార్ కార్డులను తీసుకురావాలని, తద్వారా భవిష్యత్ లబ్ధిదారుల జాబితాను తాయారు చేయడం జరుగుతుందని నీరా కిషోర్ తెలిపారు.

మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి

6 గ్యారంటీలతో అందరికీ న్యాయం
ఓవర్సీస్ కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ సామల ప్రదీప్ కుమార్

యదార్థవాది,హనుమకొండ,23 నవంబర్ : ప్రజల బాగు కోసం మార్పు రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూఎస్ఏ వర్కింగ్ ప్రెసిడెంట్, ఓవర్సీస్ కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ సామల ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధనలో ఎన్నారైలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అన్ని వర్గాల ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందని, ఇది ఏ ఒక్కరి సొంత ఆస్తి కాదని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ వారు తామే తెలంగాణను తీసుకువచ్చామని ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు. ఇక మీదట వారి ఆటలు సాగవన్నారు. పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ నేతలు హామీల అమల్లో తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగాయని వాపోయారు. టిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు అంతమొందించాలన్నారు. టిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపుకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఓవర్సీస్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల గురించి కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాహుల్ గాంధీ సంతకంతో కూడిన భరోసా కార్డులను ప్రజలకు అందిస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ డబ్బులు తీసుకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. డబ్బులు తీసుకోవడం ఇవ్వడం రెండు నేరమేనని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణలోని అన్ని వనరులను దోచుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ని గెలిపించాలన్నారు. సమావేశంలో డాక్టర్ వి ఎస్ రాజ్ కుమార్, కే గురు ప్రసాద్, జి శ్రీ కుమార్ పాల్గొన్నారు.

కారులో ఐదు కోట్లు

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు జరిపిన తనిఖీల్లో గచ్చిబౌలి ప్రాంతంలో రూ.5 కోట్లు పట్టుబడ్డాయి. ఈ నెల 30వ తేదీన తెలంగాణలో పోలింగ్ ఉంది. ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో బొటానికల్ గార్డెన్ నుంచి చిరాగ్ పబ్లిక్ స్కూల్ వైపు వెళ్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. ఇందులో రూ.5 కోట్లను గుర్తించారు. ఈ నగదును ఓ వ్యాపారవేత్తదిగా గుర్తించారు. పట్టుబడిన నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు.

కేసీఆర్ కుటుంబానికే బంగారు తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి భాగం)

తెలియడం లేదని విరుచుకుపడ్డారు. రైతుకే కాదు.. భూమి లేని పేదలకు కూడా రూ.12000 రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. ఈ నెల కేసీఆర్ ఉంటే 2 వేలే అని.. వచ్చేనెల కేసీఆర్ సర్కారును బొంద పెడితే రూ.4 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు కూడా చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని సెటైర్ విసిరారు. కేసీఆర్‌తో పాటు ఆయన కొడుకు, బిడ్డ ఉండడానికి ఖచ్చితంగా ఇలు కట్టిస్తానన్నారు. కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

యదార్థవాది, న్యూఢిల్లీ, 23 నవంబరు : డీప్‌ఫేక్ సమాజానికి ప్రమాదకరంగా తయారైనట్లు కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఇవాళ వివిధ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లతో ఆయన చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో కొత్త నియంత్రణ మార్గదర్శకాలను వీలైనంత త్వరగా రూపొందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కొన్ని వారాల్లోనే ఆ మార్గదర్శకాలకు చెందిన ముసాయిదాను అందుబాటులోకి వస్తుందన్నారు. మీడియా సమావేశంలో మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి డీప్‌ఫేక్‌లు తీవ్ర ప్రమాదకరంగా మారినట్లు వెల్లడించారు. రష్మిక మందానా, కాజోల్, ప్రధాని మోదీకి చెందిన డీప్‌ఫేక్ వీడియోలు, ఇమేజ్‌లు ఇటీవల దుమారం రేపిన విషయం తెలిసిందే.సోషల్ మీడియా, ఏఐ కంపెనీలతో నిర్వహించిన మీటింగ్‌లో నాలుగు అంశాలను చర్చించినట్లు మంత్రి తెలిపారు. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, పోస్టింగ్ చేయకుండా నియంత్రించడం, వైరల్ కాకుండా చూడడం, రిపోర్టింగ్ వైఖరి గురించి పలు కంపెనీలతో చర్చించినట్లు మంత్రి తెలిపారు. డీప్‌ఫేక్‌ల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించే అంశం గురించి కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వం, పరిశ్రమలు, మీడియా కలిసి పనిచేయాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సింగరేణికి మనుగడ

శ్రీధర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం..

యదార్థవాది, కమాన్ పూర్, 23 నవంబరు : కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సింగరేణికి మనుగడ ఉంటుందని ఏఐటీయూసీ ఆర్.జి.3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆర్ జి త్రీ సింగరేణి సంస్థ ఓసిపి 2 ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ తోనే సింగరేణి కార్మికులకు న్యాయం జరిగిందని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పక్షాన్ని కార్మికులు ఉన్నారని అన్నారు ప్రతి ఒక కార్మికుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కోట రవీందర్ రెడ్డి, సత్రం సమ్మయ్య సందెల కుమార్ ఉయ్యాల కుమారస్వామి డి మంగయ్య బిక్ష నాయక్ బుచ్చయ్య చంద్రు మల్లయ్య కే ఎన్ చారి శివానంద రావు వీరగోని లక్ష్మయ్య తాటికొండ మొగిలి సుగెందర్ రావు శ్రీనివాస చారి రమేష్ గుంటుక కిష్టయ్య శ్రీనివాస్ తిరుపతి జవ్వాజి అంజి ఇంకా కార్యకర్తలు అభిమానులు గంట వెంకటరమణారెడ్డి, అరేల్లి కొమురయ్య, దేవక్క, తోట చంద్రయ్య, రోడ్డు బాపు, వనం రామచంద్రరావు, బందారి సదానందం, బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్, ఉడుత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నా మొఖం అసెంబ్లీ లో కనిపించవద్దని కేసీఆర్ ఎన్నో కోట్లు ఖర్చు పెట్టిండు

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాలేదు కాబట్టి నేనే గజ్వేల్‌కు వచ్చిన" అని చెప్పుకొచ్చారు. ఎక్కడెక్కడ లీడర్ ఉంటడో అక్కడ భారతీయ జనతా పార్టీ ఉంటదని దుబ్బాక ప్రజలు నేర్పించారన్నారు. బీజేపీ అధికారం లో వచ్చిన వెంటనే వడ్లకి మద్దతు ధరగా క్వింటాలుకు రూ.3100లు చేస్తామని హామీ ఇచ్చారు. రూపాయి ఖర్చు కాకుండా కార్పొరేట్ వైద్యం అందించే జుమ్మేదారి కోసమే ఓట్లు అడుగుతున్నామని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

- బీసీ బిడ్డ పుట్ట మధుకర్‌కు సమాజ్‌వాద్ పార్టీ సంపూర్ణ మద్దతు
- సమాజ్‌వాద్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతియాదవ్

యదార్థవాది, మంథని, 23 నవంబరు : దేశంలో అనేక ఏండ్లుపరిపాలన చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీ బలహీన వర్గాలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టి మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని సమాజ్ వాద్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ్‌వాద్ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింహద్రి సూచన మేరకు మంథనిలో బీసీ బిడ్డ బలహీనవర్గాలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌కు సమాజ్‌వాద్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ములాయంసింగ్ యాదవ్ పేద కుటుంబం నుంచి వచ్చి మూడు సార్లు ఉత్తప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, రెండు పర్యాయాలు దేశ రక్షణ మంత్రిగా పనిచేశారని వివరించారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా బీపీ మండల విగ్రహాన్ని మంథని నడి ఒడ్డున ఏర్పాటు చేసిన ఘనత కేవలం బీసీ బిడ్డ పుట్ట మధుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు దేశంలో కాంగ్రెస్ బీజేపీ చాలా కాలం అధికారంలో ఉన్నా బీసీలకు రాజ్యాధికారం అందించలేదన్నారు.

ఈనాడు ఓ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అని, మరోసారి కులగణన చేపడుతామని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. అయితే బీజేపీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రిని, కులగణన ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రశ్నించారు.

బీసీ రిజర్వేషన్ చట్టం వాళ్ల చేతుల్లో ఉన్న సమయంలో పార్లమెంట్‌లో చట్టాన్ని తీసుకువచ్చినప్పుడు బీసీ ముఖ్యమంత్రి ప్రకటన చేయాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి చట్టం వస్తే దేశంలో సగం రాష్ట్రాలకు బీసీలు ఏ పార్టీలో ఉన్నా ముఖ్యమంత్రి అయ్యేవారని అన్నారు. అలాంటి చట్టాన్ని కాంగ్రెస్ బీజేపీ పార్టీలు ఎందుకు తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు.మంథని నియోజక వర్గంలో బీసీలను అణగదొక్కేందుకు అగ్రకులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ద కుట్ర చేస్తున్నారని అలాంటి వారి కుట్రను పటాపంచలు చేసి బీసీ బిడ్డ పుట్టమధుకు ప్రజలు బ్రహ్మరథం పట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో నమ్మదగిన విశ్వాసం ఉన్న నాయకులు సీఎం కేసీఆర్ అని ఆయన నాయకత్వంలోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

మంథని నియోజకవర్గంలో బీసీ బిడ్డ పుట్ట మధుకర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త, నాయకులు, అభిమానులు కలిసి కట్టుగా ప్రచారం చేయాలని, ఆయన గెలుపుతోనే బీసీ వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ జూలపల్లి మండలాధ్యక్షుడు మారం వెంకటరమణ ఎండి సర్వర్లు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటాం
- కాంగ్రెస్ రాగానే రేషన్ షాపులలో సన్న బియ్యం అందిస్తాం
- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు

యదార్థవాది, మంథని, 23 నవంబరు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని,కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటామని మంథని ఎమ్మెల్యే అభ్యర్థి ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ రావు మండలములోని అన్నన్నల్లి ,నాచారం గ్రామ పంచాయతీ లో ఏఐసీసీ సెక్రెటరీ, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మలహర్రావు మండలంలోని పలు గ్రామాలలో కార్నర్ సమావేశములో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ వారు ఇందిరమ్మ ఇండ్లలో నివాసముంటూ కాంగ్రెస్ ను విమర్శించడం తగదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తామన్న డబుల్ బెడ్ రూమ్ ఎవరికి రాలేదని, కనీసం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులలో పేర్లను కూడా సమోదు చేయలేదన్నారు.చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు. తరుగు పేరిట రైతులను మోసం చేశారు. తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నిత్యావసర ధరలు పెరిగినాయని కాంగ్రెస్ హయం లో రు.185 ల కే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేశామని ఇప్పుడు రేషన్ షాప్ బియ్యం షాప్ బపోయిందన్నారు.

కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం అందిస్తామని,500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితమన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని శ్రీధర్ బాబు అన్నారు. ప్రజలంతా విషయాలను గ్రహించి చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ సభ పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు

యదార్థవాది, ములుగు, 23 నవంబరు : ములుగు జిల్లాలో ఈ నెల 24న సీఎం కెసిఆర్ ఎన్నికల పర్యటన సందర్భంగా,ముందస్తుగా సభాస్థలాన్ని రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి పరిశీలించారు.జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్,బహిరంగ సభ ప్రదేశాలను,సభా ఏర్పాటు పనులను పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని తంగేడి మైదానంలో లక్షమందితో సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విశాఖలో జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను వైసీపీ నేతలు పరామర్శించారు.ఈ ప్రమాదంలో విద్యార్థులు హాసిని ప్రియా, జీ.గాయత్రి, వాణి జయ రమ్య, భవేష్, లక్ష్య, చార్విక్, కుశాల్ కేజీ, కేయూష్ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో చికిత్సలు అందిస్తున్నారు. క్షతగాత్రులను వైయస్ఆర్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మం త్రి గుడివాడ అమర్నాథ్, ప్రజా ప్రతినిధులు పరామర్శించారు. పిల్లల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

యదార్థవాది, న్యూఢిల్లీ, 23 నవంబరు : సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ఎం ఫాతిమా బీవి 96 ఏండ్ల వయసులో గురువారం తుదిశ్వాస విడిచారు. అత్యున్నత న్యాయవ్యవస్థలో ఉన్నత స్థానానికి ఎదిగిన తొలి ముస్లిం మహిళగా కూడా ఆమె అరుదైన ఘనత సాధించారు. ఫాతిమా బీవి సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జిగా 1992, ఏప్రిల్ 29న పదవీ విరమణ పొందే వరకూ కొనసాగారు.రిటైరైన తర్వాత ఆమె జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలిగా పనిచేశారు. ఆపై తమిళనాడు గవర్నర్‌గానూ ఫాతిమా బీవి సేవలందించారు. ఇక సుప్రీం కోర్టు 71 ఏండ్ల ప్రస్థానంలో 1989లో ఫాతిమా బీవీ మొదలుకుని కేవలం ఎనిమిది మంది మహిళలే న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. 1927 ఏప్రిల్ 30న కేరళలో జన్మించిన ఫాతిమా బీవీని న్యాయ విద్య అభ్యసించాలని తండ్రి ప్రోత్సహించారు.1950లో బార్ కౌన్సిల్ పరీక్షలో ఆమె అగ్రస్థానంలో నిలిచి బార్ కౌన్సిల్ గోల్డ్ మెడల్ గెలుచుకున్న తొలి మహిళగా నిలిచారు.ఆపై అంచెలంచలుగా ఎదుగుతూ 1989లో సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా ఎదిగి చరిత్ర సృష్టించారు.

మళ్ళీ అధికారంలోకి వస్తాం

అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తాం... మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

యదార్థవాది, సనత్ నగర్, 23 నవంబరు : సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం రాంగోపాల్ పేట డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షంలోను మంత్రి తలసాని ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటుంది. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే పార్టీలను నమ్మొద్దు... మరోసారి గోస పడొద్దని అన్నారు.

ప్రశాంత ఖమ్మం కోసం కాంగ్రెస్ ను గెలిపించండి

యదార్థవాది, ఖమ్మం, 23 నవంబరు : ఖమ్మం జిల్లా ప్రకాశ్ నగర్ , శ్రీనివాస నగర్ టీచర్స్ కాలనీ లో ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. తుమ్మల మాట్లాడుతూ బెదిరించే నాయకులకు భయపడకండి. ఆత్మ గౌరవంతో అహంకార నేతలను తరమి కొట్టాలి. వేరే ప్రాంతాల నుంచి వచ్చి అన్నదమ్ముల్లా కలిసి ఉన్న వారిని ఇబ్బంది పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయి. ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించండని అన్నారు.

వలసవాది వద్దంటూ, స్థానికుడి గెలుపు కోసం మనమందరం కాంగ్రెస్ కి ఓటు వేయాలి

యదార్థవాది, నాగర్ కర్నూల్, 23 నవంబరు : లింగాల పట్టణంలో గురువారం ప్రముఖులు సినిమా డైరెక్టర్ కంప చిరంజీవి , కావేటి ప్రవీణ్ ,అచ్చంపేట స్థానిక అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ, సమక్షంలో పార్టీ కండువాలు కప్పుతూ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ప్రముఖులు సినిమా డైరెక్టర్ కంప చిరంజీవ మాట్లాడుతూ. విద్యావంతుల్లారా, మేధావుల్లారా, నిరుద్యోగుల్లారా మేలుకోండి సమయం ఆసన్నమైంది. వలసవాదిని తరిమికొట్టాలి, స్థానికుడిని గెలిపించాలి. మనమందరం ఏకమై మన లింగాల మండలం అన్ని గ్రామాలలో వెళ్లి ప్రతి ఒక్కరికి గువ్వల బాలరాజు సొంత లబ్ధి రాజకీయం కోసం అర్థమయ్యే విధంగా తెలియపరుస్తూ.స్థానిక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.చిక్కుడు వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా కష్టపడుదామంటూన్నారు.హస్తం గుర్తుకే మన ఓట పోలింగ్ తేది: నవంబర్ 30,మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం,హస్తం గుర్తుకు ఓటు వేయండి.అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.చిక్కుడు వంశీకృష్ణ ని గెలిపించండని అన్నారు.

జనసేనతో కలిసి వ్యూహరచన

యదార్థవాది, విజయవాడ, 23 నవంబరు : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ తొమ్మిదో తేదీన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పర్యటనలో ఉండగా చంద్రబాబును స్కిల్ కేసులో సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసారు. ఆ తర్వాత చంద్రబాబు జైలుకి వెళ్లడంతో టీడీపీ కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇటీవల చంద్రబాబుకు ఆరోగ్య కారణాలతో హైకోర్టు ఈనెల 28 వరకూ మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత ఈనెల 20వ తేదీన చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్‌తో జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ తర్వాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కాటరాక్ట్ సర్జరీ కూడా చేయించుకున్నారు. అయితే, కోర్టు విధించిన షరతులకు లోబడి ఆయన రాజకీయంగా కూడా కొన్ని అంతర్గత సమావేశాలు నిర్వహించుకున్నారు. మిత్రపక్షం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కూడా చంద్రబాబు సమావేశమై భవిష్యత్ వ్యూహాలపై ఓ నిర్ణయానికి వచ్చారు. ఇదంతా ఒక ఎత్తయితే తాజాగా హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ తో చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. నవంబర్ 29 వ తేదీ నుంచి చంద్రబాబు ర్యాలీలు, రాజకీయ పరమైన సమావేశాల్లో పాల్గొనవచ్చని హైకోర్టు సూచించింది. కోర్టు ఉత్తర్వులతో చంద్రబాబు రాక కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడు పాల్గొంటారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి ఎప్పుడు వస్తారు..? ప్రజల్లోకి ఎప్పటి నుంచి వస్తారనే విషయాలపై పార్టీ కేడర్ లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే టీడీపీ ముఖ్య నేతల సమాచారం ప్రకారం ఈనెల 29 నుంచి చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిసింది. త్వరలోనే మళ్లీ ప్రజల్లోకి వెళ్తారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.హైకోర్టు ఆదేశాలతో చంద్రబాబు రాజకీయపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడానికి రూట్ క్లియర్ అయింది. ర్యాలీలు, బహిరంగ సభల్లో కూడా చంద్రబాబు పాల్గొనే చాన్స్ ఉంది. దీంతో చంద్రబాబు రీ ఎంట్రీ కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలోనే జనసేన పార్టీతో పొత్తు కుదిరింది. పొత్తుల ప్రకటన తర్వాత రెండు పార్టీలను లోకేష్, అచ్చెన్నాయుడు, పవన్ కళ్యాణ్ వంటి వారు ముందుకు నడిపిస్తున్నారు. రెండు పార్టీలు కలిసి ఉమ్మడిగా ఆందోళనలు కూడా నిర్వహిస్తున్నాయి.. ఇక చంద్రబాబు కూడా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈనెల 29 న చంద్రబాబు ప్రజల ముందుకు వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఆరోగ్య కారణాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాలు రూపకల్పన చేయాలనే ఆలోచనతో పార్టీ వర్గాలున్నాయి. గతంలో నిలిచిపోయిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. అయితే జనసేన కూడా టీడీపీతో కలవడంతో ఈ కార్యక్రమం పేరు మార్పు చేసి ప్రజల్లోకి వెళ్తారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. బాబు అరెస్ట్ అయిన నంద్యాల నుంచే ఈ కార్యక్రమం తిరిగి ప్రారంభించే ఆలోచనలో కూడా ఉన్నారని సమాచారం.చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ కార్యక్రమాలు పెద్దగా జరగలేదు. అరెస్ట్ కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారే తప్ప భారీ బహిరంగ సభలు నిర్వహించలేదు.. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాల వేగం పెంచేలా ముందుకు వెళ్లాలని.. అధినేత యోచిస్తున్నట్లు సమాచారం.. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత నారా లోకేష్ యువగళం పాదయాత్ర కూడా అర్థాంతరంగా నిలిచిపోయింది.. ఈ క్రమంలో చంద్రబాబుతో పాటు నారా లోకేష్ కూడా తిరిగి జనంలోకి రానున్నట్లు తెలుస్తోంది.ఈనెల 24 నుంచి నారా లోకేష్ యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభించాలని అనుకున్నారు. అయితే ఇది కాస్తా 27కు వాయిదా పడినట్లు తెలిసింది.. పాదయాత్ర మధ్యలో నిలిచిపోయిన కోనసీమ జిల్లా రాజోలు నుంచి తిరిగి ప్రారంభించేలా లోకేష్ రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. సుమారు రెండు నెలలకు పైగా తెలుగుదేశం పార్టీలో మళ్లీ కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. ఇలా చంద్రబాబు, లోకేష్ పర్యటనలు చేస్తూనే.. పవన్ కళ్యాణ్ తో కలిసి కూడా ఉమ్మడి కార్యక్రమాలు రూపొందించేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

ఆవిష్కరణ కార్యక్రమం ప్రముఖ విద్యావేత్త ఏసుదాసు సభాధ్యక్షతన జరగగా స్థానిక ప్రెస్ క్లబ్ లో పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ కవిత్వం తెలంగాణ యాస భాషల సాహిత్యంతో ముడి పడి ఉందన్నారు. ప్రొఫెసర్ ఏకు తిరుపతి రచించిన రౌద్రం పుస్తకాన్ని ఆవిష్కరించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియల్, ప్రధానోపాధ్యాయులు ఏసుదాసు, జింక మల్లేశం, రాజయ్య, ప్రముఖ ఉద్యమకారుడు పదాల శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ ఉద్యమకారుడు బండ శ్రీనివాస్, మార్వడి సుదర్శన్, మాల మాదిగ ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రె రవీందర్, ఎక్కిరాల రాజు, హరిబాబు, న్యాయవాది శంకర్ పాల్గొన్నారు. అనంతరం రచయిత, ప్రొఫెసర్ ఏకు తిరుపతి పలువురు అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాక్షరా స్యత, నిరుద్యోగం పేదరికం, ఆర్థిక, అసమానతలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటు న్నారని ఆవేదన చెందారు. ఖనిజ సంపదలను రక్షించుకొనే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మనం ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక సమతుల్యత సాధించాడానికి అందరికీ అభివృద్ధి అవకాశాలను అందించాలనే దృక్పథం తో రౌద్రం రచించినట్లు తెలిపారు. కాలానుగుణంగా సామాజిక మార్పు జరగాలనే సత్యంతో స్నేహపూరిత సహాయాన్ని అందించాల ని కోరుకుంటూ, అందరూ చేయి చేయి కలుపుతూ ఒకరికి ఒకరు వెన్ను తట్టి మానవత్వం తో ఉత్తర తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాన ని కోరారు.

హైదరాబాద్‌లో వాన జల్లులు

తడిసి ముద్దయిన నగరం

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : హైదరాబాద్ లో పలుచోట్ల వర్షం గురువారం ఉదయం కురిసింది. అక్కడక్కడ చిరు జల్లులు కురుస్తున్నాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాధాపూర్, ఫిల్మ్ నగర్, అమీర్ పేట్, బోయిన్పల్లి, మారేడ్పల్లి, చిలుకలగూడ, బేగంపేట, ప్యాట్నీ, అల్వాల్, తిరుమలగిరి, కూకట్పల్లి, హైదర్నగర్, జీడిమెట్ల, ఆల్విన్ కాలనీ, బాచుపల్లి, నిజాంపేట్, కైపర, ఈసీఐఎల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

ఎమ్మెల్యే షకీల్ ను అడ్డుకున్న స్థానికులు

యదార్థవాది, బోధన్, 23 నవంబరు : నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే షేకిల్ కు నిరసన సెగ తగిలింది. ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాలకు వెలుతున్న షకీల్ ను గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. ఎడపల్లి మండలం ఏ.ఆర్పీ క్యాంప్,బ్రమనపల్లి ప్రచారంలో అడ్డుకున్న గ్రామస్థులు.ఉద్యోగులు,డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్ళు ఇవ్వకుండా మళ్ళీ వచ్చి మా గ్రామములో ప్రచారం చేయడానికి వాస్తవ అంటూ ప్రశ్నిస్తు అడ్డుకుంటున్న గ్రామస్థులు.మా గ్రామాల లో ఏమి అభివృద్ధి చేయలవు అని గ్రామస్థులు నిలదీస్తున్నారు.

ఓ వైపు క్వాష్.. మరో వైపు బెయిల్ రద్దు

సుప్రీం కోర్టులో విచారణ

యదార్థవాది, న్యూఢిల్లీ, 23 నవంబరు : ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దుపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ పై ఈ నెల 24న సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. జగన్ అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారని, విచారణ వేగవంతం చేయాలని రఘురామ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఈ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను రఘురామ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టనుంది.టీడీపీ అధినేత చంద్రబాబు మద్యం, ఇసుక కేసుల్లో హైకోర్టులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఇసుక విధానం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. చంద్రబాబుపై అభియోగాలు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకోలేదని, 17ఏ నిబంధన వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే ఉచిత ఇసుక ఇచ్చారని, దీంతో రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. పబ్లిక్ సర్వెంట్‌గా ఉన్న చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వాదించారు. మంత్రి మండలి నిర్ణయానికి విరుద్ధంగా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం వచ్చిందని పేర్కొన్నారు. మద్యం విధానంలో అవినీతి జరిగిందని, ఎక్సైజ్ పాలసీని 5 నుంచి 10 శాతానికి ఉద్దేశ పూర్వకంగా మార్చారని సీఐడీ అభియోగించింది. కొంతమందికే లబ్ధి చేకూరేలా మద్యం లైసెన్స్ విధానంలో మార్పులు చేశారని సీఐడీ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్

యదార్థవాది, నాగర్ కర్నూల్, 23 నవంబరు : బిజినపల్లి మండలం సర్కార్ పేట్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేయడం జరిగింది,అనంతరం గ్రామంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండా నాగేష్, బిజినపల్లి జడ్పిటిసి హరిచరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలం నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యలు చేసింది. కేసుల కేసిన ప్రాథమిక ఆధారాలను కూడా సీఐడీ చూపించలేక పోయిందని స్పష్టం చేసింది. ఆరోగ్య కారణాలతో ఇచ్చిన మధ్యంతర బెయిల్ సందర్భంగా పెట్టిన షరతులను 29వ వరకూ కొనసాగిస్తూ తర్వాత వాటినీ తొలగించారు. వీటిపై సీఐడీ సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేసింది. విచారణకు వచ్చినా బెయిల్ రద్దు చేయడం అనేది ఉండక కపోవచ్చని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని హైకోర్టు తేల్చడమే కాకుండా అప్పటికే చంద్రబాబును 53 రోజుల పాటు జైల్లో ఉంచారు. ఈ కారణంగా బెయిల్ రద్దు చేయకపోవచ్చని చెబుతున్నారు. మరి చంద్రబాబునాయుడుకు ప్రజల్లోకి వెళ్లేందుకు అన్ని అడ్డంకులు తొలగినట్లేనా? స్కిల్ కేసులో బెయిల్ వచ్చినంత మాత్రాన చంద్రబాబుకు పూర్తి స్థాయిలో రిలీఫ్ దొరికినట్లు కాదు. ఎందుకంటే ఆయనపై ఉన్నది ఆ ఒక్క కేసు కాదు. మొత్తం ఆరు కేసులు ఉన్నాయి. అందులో ఒక్క కేసులోనే బెయిల్ వచ్చింది. మిగిలిన అన్ని కేసుల్లో ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఏమీ తేలడం లేదు. వరుసగా సీఐడీ విచారణ సందర్భంగా వాయిదాలు కోరుతూనే ఉంది. వాయిదాలు పడుతూనే ఉంది. ఒక్ వేళ అన్నింటిలోనూ రిలీఫ్ వచ్చినా.. మరి కొన్ని కేసులు పెట్టడానికి సీఐడీ రెడీగా ఉందని మీడియాలో ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్‌సీపీ నేతలు కూడా అదే చెబుతున్నారు. అందుకే చంద్రబాబుకు రిలీఫ్ దక్కాలంటే.. సుప్రీంకోర్టులో ఆయన దాఖలు చేసిన 17ఏ సెక్షన్ వర్తింపుపై అనుకూల తీర్పురావాలి. ఆ తీర్పు అనుకూలంగా వస్తే చంద్రబాబు అతి పెద్ద రిలీఫ్ పొందుతారు. ఆయనపై నమోదు చేసిన కేసులన్నీ చెల్లకుండా పోతాయి. మళ్లీ కొత్తగా ఏదైనా కేసు నమోదు చేయాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాలి. అలా తీసుకోలాంటే.. సీఐడీ కేసు పెట్టేసినట్లుగా ఏదో ఒకటి చెప్పి కేసు పెట్టేయడం కాదు.. చంద్రబాబుకు ప్రమేయం ఉన్నట్లుగా ప్రాథమిక ఆధారాలు చూపించాలి. అది అసాధ్యం కాబట్టి 17ఏ సెక్షన్ వర్తింపుపై అనుకూల తీర్పురావడమే చంద్రబాబుకు కీలకమని చెబుతున్నారు. స్కిల్ కేసులోనే అరెస్టు చేసినప్పుడే హైకోర్టులో క్వాష్ పిటిషన్ చంద్రబాబు దాఖలు చేశారు. అయితే 17ఏ చంద్రబాబుకు వర్తించదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి తీర్పు చెప్పారు. ఈ తీర్పును సుప్రీంకోర్టులో చంద్రబాబు సవాల్ చేశారు. హోరాహోరీ వాదనలు సాగాయి. ఏసీబీ చట్టంలోనే సెక్షన్ 17ఏ తెచ్చింది కుట్రపూరితంగా పెట్టే రాజకీయ వేధింపుల కేసుల నుంచి అంతకు ముందు పదవుల్లో ఉన్న వారికి రక్షణ కోసమేనని ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయాలు క్లియర్ కేస్‌గా రీజియమ్ రివెంజ్ అని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. కేసు వాదనల సమయంలో న్యాయమూర్తుల వ్యాఖ్యానాలు, గత తీర్పులను బట్టి చూస్తే చంద్రబాబుకు గట్టి రిలీఫ్ ఖాయమని టీడీపీ నేతలు నమ్ముతున్నారు. కానీ వాదనలు పూర్తయ్యాయి. తీర్పు రిజర్వ్ అయింది. తీర్పు ఎప్పటికప్పుడు వాయిదా పడుతుంది. దీపావళి సెలవుల తర్వాత ప్రకటిస్తామని బెంచ్ ప్రకటించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై

జలజగడం...

యదార్థవాది, విజయవాడ, 23 నవంబరు : కృష్ణా నదిపై ఉన్న జల విద్యుత్తు కేంద్రాల విషయంలో తెలంగాణ ప్రభుత్వమిచ్చిన జీఓ 34ను కొట్టేయాలని ఏపీ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ విద్యుత్ కేంద్రాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని ఏపీ కోరుతోంది. కృష్ణా జలాల వినియోగానికి సంబంధించిన ఇతర పిటిషన్లతో కలిపి వినాలని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది.. న్యాయమూర్తికి విన్నవించారు. కేసుల వివరాలు సమర్పిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం చెప్పింది. ఆంధ్రప్రదేశ్ మధ్యంతర ఉత్తర్వులు కోరుతున్నందున ఈ కేసు విచారణ తేదీని తొలుత నిర్ణయిస్తామని చెబుతూ తదుపరి విచారణను వచ్చేనెల 12కు వాయిదా వేశారు. ఆలోపు ఇరువక్షాలవారు అదనపు డాక్యుమెంట్లు సమర్పించడానికి అంగీకరించారు. తెలంగాణలో విద్యుత్ కేంద్రాల్లో 100 శాతం ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 34 విడుదల చేసింది. మొదట ఈ జీవోపై రైతులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించంది. ఏపీ పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 34 తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది.

సాగునీటికి ఉపయోగించాల్సిన నీటిని విద్యుత్ ఉత్పత్తికి వియోగిస్తున్నారని ప్రభుత్వం చెబుతోంది. అలా చేయడం ద్వారా నీరు వృథాగా సముద్రం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. తాగు, సాగు నీటి జలాలు దక్కకుండా ప్రజల హక్కును హరిస్తోందని.. కృష్ణా జలాల పంపిణీ అవార్డును తెలంగాణ ఉల్లంఘిస్తోంది. విభజన చట్టాన్ని కూడా తెలంగాణ ఉల్లంఘిస్తోందని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలిపింది. నీటి లభ్యత తక్కువగా ఉన్నా కూడా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. ఏపీ ప్రజాలకు తీవ్ర నష్టం చేకూరుస్తోందని పిటిషన్‌లో తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ చర్యలు రాజ్యాంగ విరుద్ధమని, ఏపీ ప్రజల జీవించే హక్కు హరించటమేనని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయాలను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను కృష్ణా నది యాజమాన్య బోర్డు అమలు చేయడం లేదని ఫిర్యాదు చేసింది. దీనిపై తదుపరి విచారణలో సుప్రీంకోర్టు నిర్ణయం కీలకం కానుంది. మరో వైపు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ కోసం కేంద్రం అక్టోబరు 6న జారీ చేసిన విధివిధానాలపై కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరపనుంది. కేంద్రం ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు ఈ నెల 29న విచారణకు రానున్నందున అంతవరకూ ట్రైబ్యునల్ విచారణను వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఇదివరకు చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు అంగీకరించలేదు. దాంతో ఈనెల 22, 23వ తేదీల్లో కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరగనుంది.

రోజా న్యాయపోరాటం

యదార్థవాది, విజయవాడ, 23 నవంబరు : ఏపీ మంత్రి ఆర్కే రోజా న్యాయపోరాటానికి దిగారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్న నాయకులు, జర్నలిస్టులపై ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ రోజా న్యాయపోరాటానికి దిగడం విశేషం. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, నగిరి టిడిపి ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్, మరో ఎల్లో మీడియా జర్నలిస్టుపై నగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.కొద్దిరోజుల కిందట మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి మంత్రి రోజాపై వ్యక్తిగత కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే.ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారి తీసాయి.పలువురు రాజకీయ,సినీ ప్రముఖుల సైతం స్పందించారు. ఏపీ పోలీసుల స్పందించి బండారు సత్యనారాయణమూర్తి పై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అయితే అప్పట్లో బండారు సత్యనారాయణమూర్తికి బెయిల్ లభించింది. ఆ సందర్భంలో మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయపోరాటం చేస్తానని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఏకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విశేషం.మంత్రి రోజాపై బండారు సత్యనారాయణమూర్తి అనుచిత వ్యాఖ్యలు చేశారు.దానిని బలపరుస్తూ ఇల్లు మీడియా జర్నలిస్టు సైతం అదే రకమైన కామెంట్స్ చేయడం అప్పట్లో పెను దుమారానికి దారితీసింది. ఒక పద్ధతి ప్రకారం రోజాను నియంత్రించడానికివ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు అప్పట్లో కామెంట్స్ వినిపించాయి. అందుకే తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కోర్టుకీడ్చి.. చట్ట ప్రకారం శిక్ష పడే వరకు విశ్రమించనని రోజా హెచ్చరించారు. అందుకు తగ్గట్టుగానే న్యాయస్థానాన్ని ఆశ్రయించి.. తనపై కామెంట్స్ చేసే వారికి గట్టి హెచ్చరికలే పంపారు.రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరిలోని కోర్టులో క్రిమినల్ డెఫిమేషన్ పిటిషన్ వేశారు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచారని.. పరువుకు భంగం కలిగేలా మాట్లాడరని పిటిషన్లు పేర్కొన్నారు.

కోర్టు ఈ పిటిషన్ విచారణకు స్వీకరించింది. అయితే కేవలం ముగ్గురిపైనేఆమె పిటిషన్ దాఖలు చేయడం విశేషం.అయితే ఇదే సమయంలో రోజా రాజకీయ ప్రత్యర్థులపై చేసిన విమర్శల మాటేమిటి అన్న ప్రశ్న టిడిపి, జనసేన శ్రేణుల నుంచి వ్యక్తమవుతోంది.చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై చాలా రకాల వ్యాఖ్యలు చేశారని.. వాటి మాటేమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే రోజా పరువు నష్టం దావా పిటిషన్‌ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

25, 26 తేదీల్లో రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : ఈనెల 25, 26 తేదీల్లో తెలంగాణలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు. ఈ మేరకు అయన పర్యటన ఖరారయింది. 25న భోదన్, ఆదిలాబాద్, వేములవాడలో కాంగ్రెస్ ప్రచార సభల్లో ప్రసంగిస్తారు. 6న కామారెడ్డి, సంగారెడ్డి, జహీరాబాద్ లో రాహుల్ ప్రచారం చేస్తారు.

26 వరకు రాష్ట్రంలో వానలు

డీఆర్ఎఫ్, మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసిన జీహెచ్ఎంసీ అధికారులు

యదార్థవాది, హైదరాబాద్, 23 నవంబరు : హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గురువారం ఉదయం నుంచి నగరంలో ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉన్నది. దీంతో అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తున్నాయి. కర్మన్‌ఘాట్, చంపాపేట్, సంతోషనగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక, పాతబస్తీ, జియాగూడ, మెహదీపట్నం, అమీర్‌పేట, ఎస్సానగర్, కూకట్‌పల్లి, బేగంపేట, సికింద్రాబాద్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, నాంపల్లి, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లో వర్షం కురుస్తున్నది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి.కాగా, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తారు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం నుంచి ఈ నెల 26 వరకు వానలు కురుస్తాయని పేర్కొంది. ఈనేపథ్యంలో డీఆర్ఎఫ్, మున్సిపల్ సిబ్బందిని జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. ఇక బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరిత అవర్తనం వల్ల రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

చైనాను వణికిస్తున్న అంతుచిక్కని న్యుమోనియా..

డేంజర్‌లో స్కూల్ పిల్లలు

బీజింగ్ నవంబర్ 23: కరోనా మహమ్మారి విలయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రపంచ దేశాలను కలవరపాటుకు గురిచేసే వార్త ఇది. కరోనా మహమ్మారికి పుట్టినిల్లయిన చైనాలో మరో మహమ్మారి పురుడుపోసుకుంటున్నదన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. చైనాలోని బడుల్లో అంతుచిక్కని నిమోనియా వ్యాధి విజృంభిస్తున్నది. బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని దవాఖానలు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో తాజా పరిస్థితులు మునుపటి కరోనా సంక్షోభాన్ని గుర్తుకు తెస్తున్నాయి. కాగా, మిస్టరీ నిమోనియా వ్యాపిస్తుండటంతో స్కూళ్ల మూసివేత తప్పదని స్థానిక మీడియా వెల్లడించింది. బీజింగ్, లియోనింగ్ దవాఖానలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్టు పేర్కొన్నది. బాధిత చిన్నారుల్లో అధిక జ్వరం, ఊపిరితిత్తుల మంట వంటి అసాధారణ లక్షణాలు ఉన్నట్టు తెలిపింది. అయితే ఇతర శ్వాసకోశ వ్యాధుల్లో కనిపించే దగ్గు, ఇతర లక్షణాలు లేవని వివరించింది.కాగా ప్రపంచదేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధులను ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫామ్ ప్రోమెడ్ చైనాలో తాజా నిమోనియా వ్యాప్తి గురించి మంగళవారం బయటపెట్టింది. 2019లో కరోనా వ్యాప్తి గురించి కూడా ఈ సంస్థనే మొదట హెచ్చరించింది. చైనాలో తాజా శ్వాసకోశ వ్యాధి ఎప్పుడు మొదలైందో స్పష్టంగా తెలియదని పేర్కొన్నది. అలాగే పెద్దలు ఈ వ్యాధికి గురయ్యారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు. మరో మహమ్మారిగా ఇది మారుతుందా అన్నది ఇప్పుడే చెప్పలేమని వివరించింది.

శాంతి భద్రతలలో తెలంగాణ నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాష్ట్రం ఉందన్నారు. కాళేశ్వరం ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తున్నామని..24 గంటల కరెంటు తో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి హామీలను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మానకొండూర్ లో రసమయి బాలకిషన్ ను మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు గట్టు దుద్దనపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు 100 మంది బిఆర్ఎస్ లో చేరగా.. మహమ్మద్ అలీ చేతుల మీదుగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు,జడ్పిటిసి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, లలితాపూర్ సర్పంచ్ మర్రి కొండయ్య, దుద్దనపల్లి సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ నెల్లి మురళి తదితరులు ఉన్నారు.

ఫోటోస్ డంప్‌లో చిక్కిన బికినీ

ఇటీవలే మయామి వెకేషన్ నుండి బికినీ ఫోటోలను షేర్ చేసిన మౌని ఇంతలోనే రకరకాల డిజైనర్ లుక్కులకు సంబంధించిన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. బాలీవుడ్ హాట్ గాళ్ మౌని రాయ్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో మంటలు పెడుతున్నాయి. ఇటీవలే మయామి వెకేషన్ నుండి బికినీ ఫోటోలను షేర్ చేసిన మౌని ఇంతలోనే రకరకాల డిజైనర్ లుక్కులకు సంబంధించిన ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. ఫోటోస్ డంప్ అంటూ ఈ లుక్‌ని షేర్ చేసింది. దీనిని బట్టి ఇది త్రోబ్యాక్ ఫోటో అని అర్థం చేసుకోవచ్చు. మౌని షేర్ చేసిన తాజా ఫోటోషూట్ లో తన భర్త సూరజ్ నంబియార్ తో కలిసి కనిపించింది. అంటే వెకేషన్ కి జంటగా వెళ్లినప్పటి స్పెషల్ ఫోటోషూట్ ఇదని అర్థం చేసుకోవచ్చు. ఇక ఇదే ఫోటోషూట్ లో మౌని ఒక భారీ హ్యాట్ ధరించి బికినీలో కనిపించింది. ఇది డార్క్ థీమ్ ఉన్న డిజైనర్ స్పెషల్ బికినీ. ఇందులో మౌని టూ హాట్ గా కనిపిస్తోంది. ఈ లుక్ మాదగ్గనే ఏదైనా బీచ్ వెకేషన్ కి వెళ్లినప్పటి స్పెషల్ ఫోటోగ్రాఫ్ అని అర్థమవుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

ప్రముఖ నిర్మాత ఏక్తా కపూర్ నిర్మించిన క్యుంకీ సాస్ భీ కభీ బహుతో టెలివిజన్ రంగంలోకి ప్రవేశించినప్పటి నుండి మౌని రాయ్ కెరీర్ పరంగా చాలా పెద్ద స్థాయికి ఎదిగింది. నాగిన్‌లో నటించిన తర్వాత మరింత పాపులరైంది. మౌని 2018లో అక్షయ్ కుమార్ గోల్డ్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. గత సంవత్సరం అయాన్ ముఖర్జీ భారీ చిత్రం బ్రహ్మాస్త్రలో కనిపించింది. ఇటీవల జవిన్ నౌటియాల్‌తో కలిసి దోటరా అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. మౌని రాయ్ ఇటీవల సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. ఇందులో అనుభూతి గోయెంకా, హర్లీన్ సేథి, తాహిర్ రాజ్ భాసిన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. ఢిల్లీ సుల్తాన్ అర్జున్ భాటియా దీనికం చుట్టూ తిరిగే కథ. ఇది అధికారం కోసం జరిగే పోరాటానికి సంబంధించిన కథ. ప్రస్తుతం డిస్నీం హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది. తదుపరి సైన్స్ ఫిక్షన్ హారర్ కామెడీ చిత్రం ది వర్జిన్ ట్రీలో సంజయ్ దత్, పాలక్ తివారీ, సన్నీ సింగ్‌లతో కలిసి మౌని థ్రిల్లర్ సన్నివేశాన్ని పంచుకుంటుంది. ఇటీవల జియోసినిమా సల్మాన్ ఖాన్ బిగ్ బాస్‌తో రియాలిటీ స్పేస్‌లోకి ప్రవేశించింది. ఈ ప్రదర్శన విజయవంతం అయిన తర్వాత మరో కొత్త న్యూస్ చెప్పింది మౌని. ప్రపంచవ్యాప్తంగా పాపులరైన రియాలిటీ సిరీస్ టెంప్టేషన్ ఐలాండ్ భారతీయ వెర్షన్ ని ప్రారంభించేందుకు జియో సినిమా సిద్ధంగా ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద డేటింగ్ రియాలిటీ షోలలో ఒకట్రైన ఐకానిక్ సిరీస్ కి హోస్ట్‌గా నటి మౌని రాయ్ వ్యవహరించబోతోంది.

పిచ్చెక్కించేంతటి అందం ఈమె సొంతం

బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తం గా పాపులారిటీ, అభిమానులను కలిగి ఉన్న ముద్దుగుమ్మలు కొద్ది మందే ఉంటారు. బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా పాపులారిటీ, అభిమానులను కలిగి ఉన్న ముద్ద గుమ్మలు కొద్ది మంది ఉంటారు. వారిలో ఆలియా భట్ ఒకరు ఆనదంలో సందేహం లేదు. భాష తో సంబంధం లేకుండా ఆమెను సినీ ప్రేమికులు ఆదరిస్తూ ఉంటా రు, అభిమానిస్తూ ఉంటారు. ఆమె ను చాలా మంది తమ భాషల సినిమాల్లో చూడాలని కోరుకుంటూ ఉంటారు. స్టార్ కిడ్ అయినా కూడా ఇండస్ట్రీ లో రాణించేందుకు ఆలియా చాలా కష్టపడింది. అవకా శాలు ఈజీగా వచ్చినా కూడా సక్సెస్, స్టార్ డమ్ మాత్రం ఆలి యాకు అంత ఈజీగా రాలేదు అని చెప్పాలి. తన అందంతో పాటు నటన ప్రతిభతో దేశవ్యాప్తంగా సినీ ప్రేమికుల అభిమానం ను దక్కించుకుంది. సోషల్ మీడియా లో ఈ అమ్మడి జోరు గురించి ఎంత చెప్పినా తక్కువే.

దేశ వ్యాప్తంగా సినీ ప్రేమి కులు పెద్ద ఎత్తున ఆలియాను ఇన్ స్టా లో ఫాలో అవుతూ ఉంటారు. హిందీ తో పాటు తెలుగు ఆర్ఆర్ ఆర్ సినిమాలో కూడా నటించిన ఆలియా ముందు ముందు మరిన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని కోరుకునే వారు చాలా మందే ఉన్నారు. పెళ్లి అయ్యి, తల్లి అయిన తర్వాత కూడా ఆలియా జోరు కొనసాగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఆరబోత ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. క్లీ వేజ్ షో తో పాటు థైస్ అందాలను చూపిస్తూ తాజా ఫోటో షూట్ లో ఆలియా భట్ మతి పోగొడుతోంది. ఈ రేంజ్ అందాల ఆరబోత బాలీవుడ్ ముద్దుగుమ్మల్లో కేవలం ఆలియాకి మాత్రమే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ మాట్లాడుతున్నారు. మెరూన్ కలర్ మోడ్రన్ బెల్ట్ ఫిట్ లో కప్పించే చూపులతో ఆలియా ను ఇలా చూస్తూ ఉంటే చూపు తిప్పుకోవాలి అనిపించడం లేదు అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. టాలీవుడ్ లో పలువురు హీరోలను తన అభిమాన నటులుగా చెప్పిన ఆలియా మళ్లీ ఎప్పుడు తెలుగు సినిమా లో నటిస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

వారిద్దరి మాటలతో హర్ట్ అయిన హీరో

ముఖ్యంగా కరణ్ జోహార్ నిర్వహించే కాఫీ విత్ కరణ్ టాక్ షో అయితే ఎక్కువగా సెలబ్రిటీల సీక్రెట్ ఎఫైర్స్ చుట్టూనే తిరుగుతుందనే ప్రచారం ఫాగా ఉంది. బాలీవుడ్ కొందరు స్టార్స్ రిలేషన్ షిప్ ని చాలా లైట్ గా తీసుకుంటారు. ఒక వ్యక్తితో ప్రేమ పేరుతో రిలేషన్ షిప్ లోకి వెళ్ళడం తర్వాత సెట్ కాలేదని బ్రేక్ అప్ చెప్పుకోవడం పరిపాటిగా ఉంటుంది. ఒకప్పటి స్టార్స్ నుంచి ప్రస్తుతం ఉన్న మరికొందరు సెలబ్రిటీల వరకు అందరిది కూడా ఇదే ఇదే దారి. మళ్ళీ తమ రిలేషన్స్ గురించి పబ్లిక్ ప్లేట్ ఫామ్స్ లో కూడా ఓపెన్ అప్ అయ్యి మాట్లాడేస్తారు. కొందరు హీరోయిన్స్ అయితే మాజీ బాయ్ ఫ్రెండ్స్ గురించి రివీల్ చేసేస్తారు.

ముఖ్యంగా కరణ్ జోహార్ నిర్వహించే కాఫీ విత్ కరణ్ టాక్ షో అయితే ఎక్కువగా సెలబ్రిటీల సీక్రెట్ ఎఫైర్స్ చుట్టూనే తిరుగుతుందనే ప్రచారం ఫాగా ఉంది. దానికి తగ్గట్లుగానే అతను ప్రశ్నలు కూడా ఉంటాయి. ప్రజలు సెలబ్రిటీల ప్రైవేట్ లైఫ్ చూడటానికి ఇష్టపడతారని కరణ్ జోహార్ దానినే టాపిక్ గా ఎంచుకొని టాక్ షో చేస్తున్నారు. అది పెద్ద సక్సెస్ అయ్యింది. చాలా మంది సెలబ్రిటీలకి ఈ టాక్ షో నచ్చలేదు. డైరెక్ట్ గానే విమర్శలు చేశారు. తాజాగా ఈ షోకి సారా అలీఖాన్, అనన్యా పాండే వచ్చారు. కాఫీవిత్ కరణ్ షో లో రిలేషన్ షిప్ లో ఉన్నామని ఓపెన్ అప్ అయిపోయారు. అయితే వేర్వేరు సమయాలలో సరరు వ్యక్తితో మేము రిలేషన్ షిప్ కొనసాగించామని తెలిపారు. రిలేషన్ షిప్ అనేది ఒక సమ్మకంతో సదుస్తుంది. అలాంటిది బ్రేక్ అప్ అయ్యాక మళ్ళీ కలిసి ఫ్రెండ్ లా జర్నీ చేయడం కష్టం అంటూ సారా అలీఖాన్ చెప్పింది.

సారా, అనన్యా ఇద్దరు కూడా గతంలో హీరో కార్తిక్ ఆర్యన్ తో రిలేషన్ షిప్ లో ఉన్నారు. ఇద్దరితో తరువాత బ్రేక్ అప్ అయ్యింది. అతని గురించే హీరోయిన్స్ ఇద్దరూ కాఫీ విత్ కరణ్ షోలో మాట్లాడారని బాలీవుడ్ లో వినిపిస్తోన్న టాక్. దీనిపై హీరో కార్తిక్ ఆర్యన్ కూడా ఓపెన్ అప్ అయిపోయారు. తాను ముగిసిన రిలేషన్స్ షిప్స్ గురించి ఇప్పటి వరకు ఎక్కడా మాట్లాడలేదని, పబ్లిక్ ప్లాట్ ఫామ్స్ లో వ్యక్తిగత విషయాలు మాట్లాడటం అస్సలు నచ్చలేదని చేర్కొన్నాడు. రీసెంట్ గా దీపికా పదుకునే కూడా తన భర్త రణవీర్ సింగ్ పక్కన ఉండగానే తాను ఎంత మందితో రిలేషన్ షిప్ లో ఉన్నది చెప్పుకొచ్చింది. అయితే దీనిపై రణవీర్ కి ఎలాంటి అభ్యంతరాలు లేకపోయిన చాలా మంది దీపికా పదుకునే అలా చెప్పడాన్ని తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

పుష్ప 2 : ఎంత పెరిగినా పర్వాలేదు!

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో ఇప్పటికే వచ్చిన పుష్ప కి పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయం దక్కిన విషయం తెల్సిందే. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో ఇప్పటికే వచ్చిన పుష్ప కి పాన్ ఇండియా రేంజ్ లో భారీ విజయం దక్కిన విషయం తెల్సిందే. అందుకే ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ గా రూపొందుతున్న పుష్ప 2 పై కూడా అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2 ఉంటుందని దర్శకుడు సుకుమార్ చాలా నమ్మకంగా చెబుతున్నాడు. పుష్ప సినిమాకు భారీ పనాళ్ల నమాదు కావడంతో పాటు, ఏకంగా జాతీయ అవార్డు రావడం, ఇంకా పలు రికార్డులను నమోదు చేయడం వల్ల పుష్ప 2 ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని మైత్రి మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో వచ్చిన, రాబోతున్న సినిమాల్లో ఇదే అత్యధిక బడ్జెట్ సినిమా అన్నట్లుగా మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

పుష్ప 2 సినిమా విషయంలో కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజమౌళి సినిమా స్థాయిలో ఖర్చు పెట్టేస్తున్నారు. మరీ అంత బడ్జెట్ రికవరీ సాధ్యమేనా అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పుష్ప అనేది ఒక ఫ్రాంచ్. అందుకే ఆ ఫ్రాంచ్ పై ఎంత ఖర్చు పెట్టినా కూడా రెండు మూడు రెట్ల లాభం రావడం ఖాయం. కనుక ఆందోళన అక్కర్లేదు అనేది కొందరి అభిప్రాయం. పుష్ప 2 సినిమా యొక్క బడ్జెట్ మొదటి పార్ట్ తో పోల్చితే చాలా ఎక్కువ. అయితే ఇప్పుడు మొదటి పార్ట్ తో పోల్చితే ఇప్పుడు పుష్ప 2 పై ఉన్న బజ్ ఎన్నో రెట్లు ఎక్కువ. అందుకే ఎంత బడ్జెట్ పెట్టినా ఇబ్బంది లేదు అనేది సినీ వర్గాల అభిప్రాయం. కనుక మైత్రి మూవీ మేకర్స్ వారు రికార్డు స్థాయిలో ఖర్చు చేస్తున్నారు. ఆదికేవ కోట బొమ్మాలి.. ఎవరి బలమెంత? అయినా దర్శకుడు సుకుమార్ తాను పెట్టే ప్రతి రూపాయికి కూడా న్యాయం చేస్తాడు.. దాన్ని సినిమాలో చూపిస్తాడు. కనుక ఎంత ఎక్కువ ఖర్చు పెడితే అంత గ్రాండ్ గా, అద్భుతంగా సినిమా ఉంటుంది అంటూ అభిమానులు మరియు సన్నిహితులు నమ్ముతున్నారు. సినిమా వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల అవ్వబోతుంది. ఇప్పుడు విమర్శిస్తున్న వారు, బడ్జెట్ ఎక్కువ అయిందని అన్న వారు అంతా కూడా అప్పుడు ప్రశంసలు కురిపించడం ఖాయం అంటూ యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.